## అకాల వర్షం ఈదురుగాలుల నష్టం పై నివేదికలు పంపాలి

**నాగర్ కర్నూల్,ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి) :** ఆకస్మికంగా కురుస్తున్న అకాల వర్షాలకు,వడగండ్ల వానకు నష్టపోయిన పంటలు,మామిడి తోటల వివరాల నివేదికలు ప్రభుత్వానికి పంపాలని నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యుడు డాక్టర్. మల్లు రవి కలెక్టర్,అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.మామిడి రైతులు అకాల వర్షాలతో పంట నష్టం గురించి కలెక్టర్లకు సమాచారం ఇవ్వాలని, మండల కేంద్రాల్లోని తాసిల్దార్ లు నష్టం అంచనా నివేదికలు జిల్లా కలెక్టర్‌కు సమర్పించాలని ఆదేశించారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని నివేదికల ఆధారంగా పరిహారం చెల్లించేందుకు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు.ఈ విషయంపై అధికారులతో ఆయన స్వయంగా మాట్లాడి పూర్తి వివరాలు పంపించాలని ఆదేశించినట్లు తెలిసింది.


తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

స్టేట్ రౌండప్

STATE ROUNDUP

బుధవారం 16 -04-2025 | పేజీ :-20


# తీగ సన్నం.. అవినీతి మందం

ఆ శాఖ అతి అక్రమాల నగదు బదిలీ... అక్షంత్ వ్యూహం మమతల మర్మం రతి అధికారు కాంట్రాక్టర్ల వేట్లు లోతుల్లోకి పాగాయి.. పామూరు జిల్లా విద్యుత్ శాఖలో కీలకమైన సన్ ఎం డ్ల నిర్వహణ పర్యవేక్షం అనినీతి అక్రమాల చిట్టా... జిల్లా వ్యాప్తంగా పదుల సంఖ్యలో ఉన్న ట్రార్క్ పారర్ల మరమ్మతుల కేంద్రాల్లో వెలువుడు కాంట్రాక్టర్లు పేరుకే మరమ్మత్తులు. లోగుట్టుగా అధికారులకు కమీషన్ల లగ్రిమెంట్లు, సగటున మండల వరిధిలో వ్యవసాయ ట్రాన్స్ పారర్ల మరమ్మతుల పేరుతో ఎస్సీఎం షెడ్లకు తరలించి కాయిల్స్ ను ఐతం చేస్తున్నారు కాంట్రాక్టర్లు.





2లో

- చెత్తకాదది చేతివాటమే
- పాలమూరు ఎస్సీఎం షెడ్లలో లోగోట్టు కాసుల కోసం కాయిల్స్ కాట్టేస్తున్నారు.
- అక్కర లేకున్నా మరమ్మతుల కమీషన్లకు అధికారులతో కాంట్రాక్టర్లు అగ్రిమెంట్లు
- ట్రాన్స్ ఫార్మర్ల మరమ్మతుల కేంద్రాల్లో పర్యవేక్షణ కరువు అవినీతిపై నిఘా విభాగం ఏం తేల్చబోతుంది?

## దారుణం.. మద్యం మత్తులో భార్యపై దాడి.. చివరికి ఏమైందంటే..

సంగారెడ్డి: ఇటీవల కాలంలో భార్యాభర్తల బంధం నీటి బుడగల మారిపోయింది. వేదమంత్రాల నడుమ నిండునూరేళ్లు కలిసి ఉంటామని ప్రమాణం చేస్తూ ఆ వాగ్దానాన్నే మరచిపోతున్నారు. చిన్నచిన్న విషయాలకే గొడవ పడుతూ సంసారాన్ని నాశనం చేసుకుంటున్నారు. వివాహేతర సంబంధాలతో కొందరు, క్షణికావేశంలో మరికొందరూ, ఆస్తుల కోసం ఇంకొందరు భార్యభర్తల బంధాన్ని తృణప్రాయంగా తెంపుకుంటున్నారు. మరికొందరు అయితే విపరీత ధోరణితో ఏకంగా భాగస్వామినే కడతేరుస్తున్నారు. తాజాగా అలాంటి ఘటనే సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం పెద్ద కంజర్లలో చోటు చేసుకుంది. మత్తుకు బానిసైన ఓ వ్యక్తి తన భార్యను హతమార్చాడు. రమేశ్(32) అనే వ్యక్తికి పెద్దకంజర్ల గ్రామానికి చెందిన ప్రమీల(25)తో రెండేళ్ల క్రితం వివాహం అయ్యింది. కొనాళ్లపాటు బాగానే సాగిన వారి సంసారంలో మెల్లిగా కలతలు మ్మొదలయ్యాయి. రమేశ్ మత్తుకు బానిసయ్యాడు. కూలినాలి చేసుకుంటూ వచ్చిన కాస్త డబ్బులతో మద్యం తాగుతూ జల్సా చేసేవాడు.

## ఎమ్మెల్యేల సమక్షంలో బచ్చు రామకృష్ణ జన్మదిన వేడుకలు



2లో

# ఏప్రిల్ 23న వాటర్ షెడ్ యాత్ర

**-అదనపు కలెక్టర్ దేవసహాయం**



**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 15 ప్రజా జ్యోతి :** ప్రధానమంత్రి కృషి సంచాయి యోజన పథకంలో భాగంగా ఈనెల 23న వాటర్ షెడ్ యాత్ర అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం లోని ఉప్పునుంతల బి కే,లక్ష్మాపూర్ గ్రామాలలో చేపట్టనున్నట్లు నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ దేవసహాయం అన్నారు.మంగళవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో వాటర్ షెడ్ యాత్రపై సంబంధిత శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.స్థానిక ఎమ్మెల్యే ఎంపీలతో పాటు జిల్లా కలెక్టర్ పాల్గొననున్న వాటర్ షెడ్ యాత్రలో అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.వాటర్ షెడ్ లు మన నీటి వనరులకు మరియు పర్యావరణానికి కీలకమైనవని,వాటిని సమర్థవంతంగా నిర్వహించడం చాలా ముఖ్యమని,వాటర్ షెడ్ ల యొక్క ప్రాముఖ్యతను,వాటిని పరిరక్షించడానికి తీసుకోవలసిన చర్యలను వివరించారు.ఏప్రిల్ 23 తేదీన వాటర్ షెడ్ పథకంపై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టనున్నట్లు వివరించారు.భూ సంరక్షణ,నీటి సంరక్షణ, గ్రామీణ ప్రజల జీవనోపాధి మెరుగు కొరకు ఉద్దేశించిన వ్యవసాయ సంబంధమైన పండ్ల తోటల పెంపకం,అధునాతన సాంకేతిక వ్యవసాయ పద్ధతి ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా చేయడానికి ప్రజల్లో విస్తృత అవగాహన పెంపొందించనున్నట్లు వివరించారు. అదేవిధంగా అటవీ సంరక్షణలో భాగంగా వాటర్ షెడ్ ప్రాంతాల్లో చెట్లను నరకకుండా చూడాలని, కొత్త మొక్కలను నాటాలని,నేల కోతను సరైన వ్యవసాయ పద్ధతులను,నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడాలని,వర్షపు నీటిని సంరక్షించుకొని భవిష్యత్తు తరాలకు అందించాలన్న ముఖ్య లక్ష్యంతో,పర్యావరణ పరిరక్షణ కొరకై చేపట్టనున్న వాటర్ షెడ్ యాత్రను విజయవంతం చేయాలన్నారు. వాటర్ షెడ్ యాత్రలో విద్యార్థినీ, విద్యార్థులను, యువకులను, ప్రజలను, ప్రజాప్రతినిధులను, అధికారులను భాగస్వామ్యం అయ్యేటట్లు చూడాలని, విద్యాధికారులు పాఠశాలల్లో వాటర్ షెడ్ పథకంపై వ్యాసరచన,ఉపన్యాస,చిత్రలేఖన పోటీలు నిర్వహించాలని, సంబంధిత శాఖల అధికారులు వాటర్ షెడ్ యాత్ర పై స్టాళ్లను, ఏర్పాటు చేయాలని,మొక్కలు నాటే కార్యక్రమం, చెక్ డ్యామ్ నిర్మాణం కొరకు భూమి పూజ, తదితర పనులన్నీ పూర్తి చేయాలన్నారు.వాటర్ షెడ్ నిర్వహణలో స్థానిక ప్రజలు చురుకుగా పాల్గొనాలన్నారు. సమీక్షా సమావేశంలో డిఆర్డిఏ పిడి చిన్న ఓబులేసు,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి చంద్రశేఖర్,జిల్లా పంచాయతీ అధికారి రామ్మోహన్రావు,జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్,సంబంధిత శాఖల అధికారులున్నారు.

# ఎమ్మెల్యేల సమక్షంలో బచ్చు రామకృష్ణ జన్మదిన వేడుకలు




**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 15 ప్రజా జ్యోతి :** హైదరాబాద్ లోని నోవాటెల్ హోటల్ లో నాగర్ కర్నూలు జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్ట్ బచ్చు రామకృష్ణ జన్మదినాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మహబూబ్నగర్ ఎమ్మెల్యే ఎన్నం శ్రీనివాసరెడ్డి, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి,మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తో పాటు ఎమ్మెల్సీలు కూచుకుళ్ల దామోదర్ రెడ్డి, బొగ్గరపు దయానంద్ లు రామకృష్ణను శాలువాలు కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి,ఆనంద్ కుమార్, సంజీవ యాదవ్, శశి పాల్ రెడ్డి,రామ్ రెడ్డి పాల్గొన్నారు.

# తీగ సన్నం అవినీతి మందం

(మొదటి పేజీ తరువాయి)

శాఖలో అవినీతి అక్రమాల నగదు బదిలీ... అంతా పకడ్బందీ వ్యూహం... మరమ్మత్తుల మర్మం పేరుతో అవినీతి అధికారులు కాంట్రాక్టర్ల పేర్లులోతుల్లోకి వెళ్లాయి.. కాంట్రాక్టర్లు సిండికేట్ గా మారారని అనుకుంటే పొరపాటు... అంతకుమించి రెట్టింపు స్థాయిలో జిల్లా విద్యుత్ శాఖ అధికారులతో మొదలుకొని మండల స్థాయి అధికారుల దాకా సిండికేట్ గా మారడం కొస మెరుపు. క్షేత్రస్థాయిలోని ఎస్పీఎం షెడ్ల లో జరుగుతున్న అవినీతి అక్రమాలపై నిఘా ఉంచాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా ఉంటున్నారు. వారికి ప్రతి మరమ్మత్తుపై పర్సెంటేజీలు వెళు తున్నాయని సమాచారం, జిల్లాలో అధిక శాతం వ్యవసాయ అనుబంధ కరెంటు ట్రాన్స్ఫార్మర్లు పెద్ద మొత్తంలో ఆయా ఎస్పీఎం షెడ్లకు లకు చేరుకుంటాయి. ఈ ప్రక్రియలో క్షేత్రస్థాయిలోని విద్యుత్ సిబ్బందితో మొదలుకొని జిల్లా స్థాయి అధికారుల వరకు పథకం ప్రకారమే మరమ్మ త్తులకు పంపిస్తారంట ట్రాన్స్ఫార్మర్లను. ఎస్పీఎం షెడ్లకు చేరిన ట్రాన్స్ఫార్మర్లలో ఫుల్ జాబు మరమ్మత్తు జరగకుండా క వాడా అదే స్థాయిలో బిల్లులు లెక్క వేసుకుంటున్నారు కాంట్రాక్టర్లు, విద్యుత్ మరమ్మత్తులు ట్రాన్స్ఫార్మర్ల విడిభాగాల చెత్త సేకరించి సంబంధిత శాఖకు అప్పగించాల్సింది పోయి అంగట్లో అమ్ముకుంటున్నారు కాంట్రాక్టర్లు. భారీ స్థాయిలో విలువైన లోహ వస్తువులను వేత్త పేరుతో అన్ని సొమ్ము చేసుకొని కోట్లకు పడగలెత్తుతున్నారు పలువురు కాంట్రాక్టర్లు వారికి తోడు అవినీతి చెత్తకు అలవాటు పడిన అధికారులు కూడా అండగా నిలవడం గమనార్హం. అందరూ అవినీతి చెత్త వలయంగా జిల్లాలోని ఎస్. పి ఎం షెడ్ల నిర్వహణ ప్రక్రియ అవినీతిమయంగా మారిందని తెలిసిన అధికారులు అటువైపు చూడడం లేదు. చెప్తే కదా సార్ లెక్కలు ఎందుకు... 'ధనాల ఆధారంగా వాస్తవ కోణాల రికార్డులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. పూర్తిస్థాయి విచారణ ముగిస్తే గాని వాస్తవాల చిట్ట బయటపడదు. పలువురు కాంట్రాక్టర్లు అధికారుల అవినీతి చరిత్ర బహిరంగంగా తెలిసిన శాఖ పరమైన నిర్ణయాలు తీసుకోవడంలో ఆలస్యం జరుగుతుంది.

# ప్రభుత్వాన్ని కూలుస్తామన్న వ్యాఖ్యలపై స్పందించిన కొత్త ప్రభాకర్ రెడ్డి

సిద్దిపేట, ఏప్రిల్ 15: రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కూలుస్తామంటూ తాను ఎక్కడా చెప్పలేదని దుబ్బాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత కొత్త ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. ఆయా వర్గాల వారు తమ దృష్టికి తెచ్చిన అంశాలను తమ కార్యకర్తల సమావేశం లో మాట్లాడుకున్నామని ఆయన వివరించారు. మంగళవారం సిద్దిపేటలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి..ఏబీఆర్ ఆంధ్రజ్యోతి ఛానెల్తో మాట్లాడుతూ.. ఏడాదిన్నరగా అన్ని రంగాల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని.. దాని ఫలితమే ప్రభుత్వంపై ఈ అసంతృప్తి అని ఆయన అభివర్ణించారు. అయితే తాను బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆత్మనే.. తానే కాదు పార్టీలోని శ్రేణులంతా కేసీఆర్ ఆత్మేనని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇక ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఐదేళ్లు ఉండాలని తమ పార్టీ అధినేత కెసిఅర్ ఆకాంక్షించారన్నారు. ఎందుకంటే.. వారిపై వచ్చే వ్యతిరేకత మరో పదిహేను, ఇరవై ఏళ్ళు వరకు బిఆర్ఎస్ అధికారానికి ఉండడానికి ఎటువంటి ఢోకా ఉండదని తమ పార్టీ అధినేత కేసీఆర్ చెప్పారని వివరించారు. తమ బాస్ కాంగ్రెస్ పార్టీ నేతలను ఐదేళ్లు పాలించాలని కోరుకుంటే తాము మాత్రం కూలుస్తామని ఎందుకంటామని ఆయన ఎదురు ప్రశ్నించారు. గజ్వేల్ ఇంచార్జ్గా తాను ఏడేళ్లు ఉన్నాను.. దీంతో ఆ సమయంలో సీఎం కేసీఆర్ సహకారంతో ఎన్నో అభివృద్ధి పనులు చేసుకున్నామని వివరించారు. రాష్ట్రంలో భూ అక్రమాలపై ఎలాంటి చర్యలకైనా తాను సిద్ధమని ఈ సందర్భంగా రేవంత్ ప్రభుత్వానికి ఆయన సవాల్ విసిరారు. ప్రభుత్వం మిది.. రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యేలు, మంత్రి పొంగులేటి సహా, అందరు మంత్రుల అవినీతిని వెలికితీయాలంటూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మంచి చేస్తే అభినందిస్తాం.. కృతజ్ఞతలు చెబుతాం.. మాకు నిధులు ఇవ్వకుంటే మాత్రం నిలదీస్తామని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కుండ బద్దలు కొట్టారు. మల్లన్నసాగర్ నిర్మాణానికి త్యాగం చేసింది తమ దుబ్బాక నియోజకవర్గ ప్రజలని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. 14 గ్రామాలు నిండా మునిగాయని.. తమకు నెత్ తిమీద నీళ్ళ కుండా ఉన్నా తాగు, సాగు నీళ్ళు మాత్రం రావడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడి నుంచి కాలువలు తవ్వుకుని వేరే ప్రాంతాలకు, జిల్లాలకు నీరు తీసుకుంటుంటే తాము మాత్రం చేతులు ముడుచుకొని కూర్చుంటామా ? అని ప్రశ్నించారు. అభివృద్ధి నిధులు బడ్జెట్ సమయంలోనే ప్రతి నియోజకవర్గానికి కేటాయించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఇదే అంశాన్ని అసెంబ్లీలో తమ లాంటి ఎమ్మెల్యేలమంతా నిలదీస్తామని స్పష్టం చేశారు.

**దుబ్బాక ఎమ్మెల్యే వ్యాఖ్యలపై స్పందించిన మంత్రి పొంగులేటి..**

మరోవైపు రేవంత్ రెడ్డి సర్కార్ను కూల్చి వేస్తామంటూ దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంగళవారం ఉదయం స్పందిస్తూ.. అధికార దాహంతో బీఆర్ఎస్ రాజకీయం చేస్తోందని విమర్శించారు. కొత్త ప్రభాకర్రెడ్డి అంటే కేసీఆర్ ఆత్మ అంటూ ఆరోపించారు. కేసీఆర్ మాటలనే కొత్త ప్రభాకర్రెడ్డి చెప్పారని పేర్కొన్నారు. ధరణి పోర్టల్తో భూములను అక్రమంగా దోచుకుని.. వారి అనుయాయులకు కట్టబెట్టారంటూ బీఆర్ఎస్ నేతలపై నిప్పులు చెరిగారు. అక్రమంగా దోచుకున్న భూములను తమ ప్రభుత్వం.. వెనక్కి తీసుకుంటుందని బీఆర్ఎస్ నేతలు భయపడుతున్నారని మంత్రి పొంగులేటి తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వంలో అక్రమ సంపాదనతో లాభపడ్డ నేతలే తమ ప్రభుత్వాన్ని కూల్చాలని చూస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యేలను సంతలో పశువుల్లా కొనాలని వారు చూస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతల తాటాకు చప్పుళ్లకు తాము భయపడమని వారికి వార్నింగ్ ఇచ్చారు. తప్పు చేసిన వారికి సంకెళ్లు వేసి తీరుతామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్కు ప్రజలు బుద్ధి చెప్పినా వారి తీరు మారలేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలను ఎంతమందిని కొంటారో కొనాలంటూ వారికి సవాల్ విసిరారు. ఇందిరమ్మ ప్రభుత్వాన్ని కూల్చి ఆ కుర్చీలో కూర్చోవాలని.. తండ్రీ, కొడుకులు పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ ప్రభుత్వాన్ని ఎవరూ కూల్చలేరంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి తొలి విడుత చెక్కుల పంపిణీ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి


**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి):** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. తెలంగాణ రాష్ట్రంలో పేదల కల అయిన సొంతింటి ఆశయాన్ని సాకారం చేసేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభించిన విషయం తెలిసిందే. పథకం తొలి దశలో అత్యంత పేదలైన, నిజమైన అర్హులకే ఇండ్లు మంజూరు చేయాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలోనే ఇంది రమ్మ ఇళ్ల చెక్కుల పంపిణీ షురూ చేశారు. మంగళవారం శంషాబాద్ నోవాటెల్ హోటల్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సీఎల్పీ సమావేశం జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ సమావేశంలోనే ఇందిరమ్మ ఇండ్ల చెక్కులను పంపిణీ చేశారు. తెలంగాణ వ్యాప్తంగా జిల్లాలకు సంబంధించిన 12 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల చెక్కులను పంపిణీ చేశారు. అందులో రంగారెడ్డి, సూర్యాపేట, ఖమ్మం,వికారాబాద్, మహబూబ్ నగర్, సిద్దిపేట జిల్లాల వాసులు ఉన్నారు. ఇందిరమ్మ ఇల్లులో మొట్టమొదటి బిల్లును దేవరకద్రకు చెందిన తెలుగు లక్ష్మి, మరికొందరు లక్ష రూపాయల చెక్కును అందుకున్నారు. కాగా, శంషాబాద్ నోవాటెల్ హోటల్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,అధ్యక్షతన కాంగ్రెస్ శాసనసభా పక్ష సమావేశం నిర్వహించారు.పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు,ఎమ్మెల్సీలు ఎమ్మెల్యేలు, ఎంపీలు హాజరయ్యారు.

## ఏసిబి వలలో చిక్కిన బయో డైవర్సిటీ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి జోనల్ మున్సిపల్ కార్యాలయంలో అర్బన్ బయోడైవర్సిటీ డిప్యూటీ డైరెక్టర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న శ్రీనివాస్ వాళ్లకు చిక్కారు. రూ.70 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు. శ్రీనివాస్.. చార్మినార్ జోన్ ఇన్‌చార్జిగా అదనపు బాధ్యతలు కూడా నిర్వర్తిస్తున్నారు. ఈ క్రమంలో చాంద్రాయణగుట్ట సర్కిల్‌లో అర్బన్ బయో డైవర్సిటీ వింగ్‌లో రూ. 45 లక్షల మొక్కల కాంట్రాక్ట్‌కు సంబంధించిన బిల్లులను క్లియర్ చేయడానికి కాంట్రాక్టర్ దగ్గర నుంచి శ్రీనివాస్ రూ.2,20,000 లంచం డిమాండ్ చేశారు.ఇందులో భాగంగా రూ.70,000 లంచం తీసుకుంటుండగా ఆయన్ని ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

## నగరంలో సందడి చేసిన బాలివుడ్ సింగర్




**ముషీరాబాద్, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి) :** నగరంలో సందడి చేసిన బాలివుడ్ సింగర్ సందడి చేశారు. ప్రముఖ అల్ట్రాఫాస్ట్ ఫ్యాషన్ బ్రాండ్లలో ఒకటైన లిబాస్ తన తాజా ఫ్లాగ్‌షిప్ స్టోర్‌ను నగరంలోని శరత్ సిటీ క్యాపిటల్ మాల్ వద్ద ప్రముఖ బాలీవుడ్ సింగింగ్ అకాశ చేతుల మీదుగా ప్రారంభించినట్లు లిబాస్ వ్యవస్థాపకుడు, సీఈఓ సిద్ధాంత్ కేశ్వానీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఆధునిక భారతీయ మహిళలకు ప్రీమియం షాపింగ్ అనుభవాన్ని అందిస్తుందన్నారు.

# టీఐఎఫ్ సహకార కేంద్రంగా టీఎస్ సీఎస్

### ఎంపిక చేసిన టీఐఎఫ్ ప్రత్యేక బృందం

**ముషీరాబాద్, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి) :** హైదరాబాద్‌లోని తలసేమియా అండ్ సికిల్ సెల్ సొసైటీ(టీఎస్ సీఎస్) కింద పనిచేస్తున్న కమల హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్ ఫర్ తలసేమియా అండ్ సికిల్ సెల్ డిసీజ్ భారత దేశంలోని ప్రతిష్టాత్మక తలసేమియా ఇంటర్నేషనల్ ఫెడరేషన్(టిఐఎఫ్) సహకార కేంద్రాలలో ఒకటిగా అధికారికంగా నియమించబడిందని టీఎస్ సీఎస్ అధ్యక్షులు డాక్టర్ చంద్రకాంత్ అగర్వాల్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ గుర్తింపు తలసేమియా, సికిల్ సెల్ డిసీజ్(ఎస్.సీ.డీ)తో సహా హిమోగ్లోబినోపతి రంగంలో సంరక్షణ, విద్య, పరిశోధన ప్రమాణాలను పెంచడానికి కట్టుబడి ఉన్న ప్రపంచవ్యాప్త ఉన్నత కేంద్రాల నెట్‌వర్క్‌లో చేర్చబడుతుందన్నారు. ఇది భారతదేశ ఆరోగ్య సంరక్షణ రంగంలో ఒక ముఖ్యమైన విజయంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో రితేష్ దేవ్డా, శివరతన్, టీఎస్ సీఎస్ ఉపాధ్యక్షులు రత్నావళి కొత్తపల్లి, కార్యదర్శి, సీఈఓ డాక్టర్ సుమన్ జైన్, జాయింట్ సెక్రటరీ అలీమ్ బేగ్, మొహమ్మద్ అమీన్ పాల్గొన్నారు.




# ప్రభుత్వం మద్యం ధరల పెంపు బకాయిలను చెల్లించాలి

### కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఆల్కహాలిక్ బేవరేజ్ కంపెనీస్ డైరెక్టర్ జనరల్ అనంత్ ఎస్.అయ్యర్

**హైదరాబాద్, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి) :** లిక్కర్ కంపెనీలకు తీవ్ర ద్రవ్య కొరత, వర్కింగ్ క్యాపిటల్ సవాళ్లను ఎదుర్కొంటున్న రూ.3,100 కోట్ల బకాయిలను చెల్లించాలని భారత మద్యం పరిశ్రమ మంగళవారం ఒక ప్రకటనలో తెలంగాణ ప్రభుత్వాన్ని కోరింది. విపరీతమైన ఉత్పత్తి వ్యయాన్ని తీర్చడానికి సరఫరా సంస్థలకు ధరల పెంపును అనుమతించాలని పారిశ్రామిక సంఘాలు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరాయి. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఆల్కహాలిక్ బేవరేజ్ కంపెనీస్(సీఐఏబీసీ) డైరెక్టర్ జనరల్ అనంత్ ఎస్.అయ్యర్ మాట్లాడుతూ పలుమార్లు విజ్ఞప్తులు, హామీలు ఇచ్చినప్పటికీ సమస్య అపరిష్కృతంగానే ఉందన్నారు. విపరీతమైన ఉత్పత్తి వ్యయాన్ని తట్టుకునేందుకు సరఫరా కంపెనీలకు ధరల పెంపునకు అనుమతించాలన్నారు. ఆలస్య చెల్లింపులతో పాటు, ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి లైసెన్స్ ఫీజు, లేబుల్ రిజిస్ట్రేషన్ ఫీజులను ముందుగానే చెల్లించాల్సి ఉండటంతో తమ సభ్య కంపెనీల ఆర్థిక ఒత్తిడి పెరిగిందన్నారు. బకాయిలను చెల్లించాలని కోరుతూ పరిశ్రమల సంఘాలు, కంపెనీలు సీఎం రేవంత్ రెడ్డితో పాటు ఎక్సైజ్ శాఖ మంత్రి జె.కృష్ణారావు, సీనియర్ ప్రభుత్వ, ఎక్సైజ్ అధికారులకు లేఖలు రాశాయన్నారు. ఆర్సీఏ(రేట్ కాంట్రాక్ట్ అగ్రిమెంట్)లో పేర్కొన్న 45 రోజుల క్రెడిట్ పీరియడ్ కు మించి 2023 చివరి నుంచి తెలంగాణ ప్రభుత్వం, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ నుంచి చెల్లింపులు నిరంతరం ఆలస్యం అవుతున్నాయన్నారు. ఈ దీర్ఘకాలిక జాప్యం మద్యపాన పరిశ్రమపై గణనీయమైన ఆర్థిక భారాన్ని ఉంచిందన్నారు. వర్కింగ్ క్యాపిటల్ అవసరాలను, తద్వారా వడ్డీ ఖర్చులను గణనీయంగా పెంచిందన్నారు. భారత మద్యం పరిశ్రమపై తీవ్ర ఆర్థిక భారాన్ని మోపుతున్న చెల్లింపుల్లో జాప్యంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం 45 రోజులకు పైగా బకాయి పడిన మొత్తం రూ.3100 కోట్లు కాగా, ఈ బకాయి మొత్తంపై వడ్డీ భారం రూ.325 కోట్లకు చేరువలో ఉందన్నారు. అయినప్పటికీ మా సభ్యులు రాష్ట్రానికి నిరంతరాయంగా స్టాక్ సరఫరా అయ్యేలా చూసుకున్నారన్నారు. బీర్ల మాదిరిగానే స్పిరిట్స్, వైన్ తయారీదారులను కూడా ధరల పెరుగుదలకు అనుమతించాలని అయ్యర్ అన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుంది



**కూకట్ పల్లి, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి) :** రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని కూకట్ పల్లి ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. ఏఐసీసీ పిలుపు మేరకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని నియోజకవర్గ పరిధిలోని బాలానగర్ డివిజన్లో మంగళవారం రమేష్ ఆధ్వర్యంలో కార్యకర్తలు పెద్ద ఎత్తున నిర్వహించారు. రాజ్యాంగ పరిరక్షణ సమితి పేరుతో డివిజన్లో వందలాది మంది కార్యకర్తలతో పాదయాత్ర నిర్వహించారు. కార్యక్రమం ఇంచార్జ్ ఉజ్మా షకీరా మాట్లాడుతూ కొన్ని పార్టీలు తమ ప్రయోజనాల కోసం రాజ్యాంగాన్ని మార్చాలనీ చూస్తున్నాయన్నారు. ఈ కుట్రను తిప్పికొడతామన్నారు. బండి రమేష్ మాట్లాడుతూ ప్రపంచంలోనే గొప్పదైన రాజ్యాంగం మనదని అలాంటి రాజ్యాంగాన్ని మార్చాలనుకోవడం ఆత్మహత్యా సదృశమన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్ ,బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## లింగారెడ్డి గూడా అంగన్వాడీలో పోషకాహారాలపై అవగాహన

ఫరూక్నగర్ , ఏప్రిల్ 15 ప్రజా జ్యోతి ( ప్రతినిధి): పోషక పక్షోత్సవాల్లో భాగంగా లింగారెడ్డి గూడ అంగన్వాడీ 2 కేంద్రంలో మంగళవారం పోషకాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడీ టీచర్ కె. అమృత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గర్భవతులు, బాలింతలు, తల్లులకు మొదటి 1000 రోజుల ప్రాముఖ్యతను వివరించారు. లబ్ధిదారుల మాడ్యూల్, పోషకాహార లోపం ఉన్న పిల్లలు, ఊబకాయం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సి.డి.పి.ఓ షబానా, సూపర్వైజర్ జయలక్ష్మి, గ్రామ పంచాయతీ కార్యదర్శి అర్జున్ కుమార్, ఏ.ఎన్.ఎం. నిర్మల, ఆశా కార్యకర్తలు గ్రేస్, సరళ, మహిళా సంఘం అధ్యక్షులు జి. మాధవి, బి. మంగమ్మ, మహిళా సంఘం సభ్యులు, అంగన్వాడీ ఆయా కృష్ణమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నాం

- తెలంగాణ ఆల్ ప్రైవేట్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ యూనియన్

**హైదరాబాద్, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ ప్రభుత్వం నిన్నకాక మొన్న వచ్చిన గిగ్ వర్కర్స్ కోసం ఒక ముసాయిదా బిల్లును తయారు చేయాలని సిఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించడం పట్ల రాష్ట్రంలోని అన్ని రవాణా రంగ కార్మికుల ట్రేడ్ యూనియన్ లు వ్యతిరేకిస్తున్నాయని తెలంగాణ ఆల్ ప్రైవేట్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ యూనియన్(ఐఎన్ టీయూసీ) గ్రేటర్ అధ్యక్షులు ఎన్.దయానంద్ తెలిపారు. రవాణారంగా కార్మికుల అభివృద్ధికి ప్రత్యేక వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలని పలుమార్లు రాష్ట్రంలోని అన్ని యూనియన్లు సిఎం రేవంత్ రెడ్డి, మంత్రులకు, సంబంధిత అధికారులకు విన్నవించిన అదిగో, ఇదిగో అంటూ కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. మంగళవారం యూనియన్ నాయకులు నరసింహారెడ్డి, మల్లేష్ గౌడ్, బి.రామకృష్ణారెడ్డిలతో కలిసి ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని ట్రేడ్ యూనియన్ నాయకులను సంప్రదించకుండా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం సరికాదన్నారు. ఇప్పటికైన అన్ని యూనియన్ల నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి ఎన్నిక మేనిఫెస్టోలో పెట్టిన విధంగా రవాణా రంగ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఎలాంటి ఆదాయం ఇవ్వని గిగ్ వర్కర్స్ కు సంబంధించిన ముసాయిదా బిల్లును తయారు చేయడం ఏంటని ప్రశ్నించారు. వివిధ రూపాలలో ప్రభుత్వానికి లక్షల్లో ఆదాయాన్ని అందిస్తున్న రవాణా రంగంపై ప్రభుత్వం వివక్ష చూడటం భావ్యం కాదన్నారు. రవాణా రంగ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా పెడచెవిన రాష్ట్ర ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. తమ డిమాండ్ల సాధన కోసం ఈనెల 22న ఇందిరాపార్క్ వద్ద రవాణారంగ కార్మికులతో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని వెల్లడించారు.

## షాపూర్ నగర్ లోని క్రియేటివ్ హైస్కూల్ లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 15(ప్రజా జ్యోతి):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం షాపూర్ నగర్ లోని సంజయ్ గాంధీ నగర్ లో ఉన్న క్రియేటివ్ హైస్కూల్ లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు ముఖ్య అతిథి గా డాక్టర్ రమ్య కీర్తి,క్రియేటివ్ హైస్కూల్ కరస్పాండెంట్ షబ్బీర్, లక్ష్మారెడ్డిలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ రమ్య కీర్తి మాట్లాడుతూ క్రియేటివ్ హైస్కూల్ లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలను నిర్వహించడం ఎంతో అభినందనీయమని అన్నారు. గ్రాడ్యుయేషన్ డే వేడుకల వల్ల విద్యార్థులు తమ ప్రతిభను వెలికి తీయడానికి అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. చిన్నారుల ప్రతిభకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిదర్శనమని అన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అకట్టుకున్నాయి. చిన్నారుల ఆట పాటలు అలరించాయి. గ్రాడ్యుయేషన్ డే వేడుకలలో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన సత్యం శ్రీ రంగం

- కొత్త ప్రభాకర్ రెడ్డి మాటల వెనుక కుట్ర కోణం ఉంది దీనిపై వెంటనే విచారణ జరిపించాలి
- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



**కూకట్ పల్లి, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి) :** రియల్ ఎస్టేట్ కంపెనీలు తెలంగాణ ప్రభుత్వాన్ని కూల్చడానికి సిద్ధంగా ఉన్నాయి. ఎమ్మెల్యేలను కొనడానికి ఎంత డబ్బు అయిన ఖర్చుపెట్టడానికి పారిశ్రామిక వేత్తలు మమల్ని కలుస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వాన్ని ఎక్కువ కాలం నిలబడదు, త్వరలోనే కూల్చబోతున్నాం అని బిఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ అధికారం పోయిందన్న అహంకారంతో కల్వకుంట్ల కుటుంబానికి కడుపు మండుతుంది అని అన్నారు. ప్రజలతో ఎన్నుకున్న ప్రభుత్వాన్ని కూలగొట్టే నైతిక హక్కు రాజ్యాంగాన్ని ఖుని చేసే హక్కు మీకు ఎక్కడిది అని అన్నారు, ఇది పూర్తిగా రాజ్యాంగ విరుధంగా మాట్లాడినా మాటలు అని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు చూసి ఓర్వలేక బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న కుట్ర అని అన్నారు. ప్రభుత్వాన్ని కూల్చే దమ్ము %దీ=ూ% వాళ్ళకి లేదు. పదేళ్ల చేసిన అరాచక పాలనలో చేసిన పాపాలు గుర్తుకు లేవా, ఎక్కడపడితే అక్కడ అప్పులు చేసి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను నాశనం చేశారు. అబద్ధాల బ్రాండ్ అంబాసిడర్ గా కేటీఆర్, పూటకో అబద్ధం, మోసమే బిఆర్ఎస్ నైజం అని, అబ్దపు ప్రచారాలతో ప్రజలను గందరగోళంలోకి నెట్టే ప్రయత్నంలో నిమగ్నమైన కేటీఆర్ అధికారం కోల్పోయిన క్షణం నుడి సీఎం రేవంత్ రెడ్డి ని బద్నామ్ చేసే పనులు, తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి రోజుకో డైవెర్షన్ చేస్తున్నారు. ఎక్కడ తమ అక్రమాలు, అన్యాయాలు నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికి చూస్తున్నారు. కొత్త ప్రభాకర్ రెడ్డి మాటల వెనుక కుట్ర కోణం ఉంది. కేసీఆర్ ఫార్మ్ హౌస్ లో పడుకొని ఇవాళ ప్రజాప్రభుత్వాన్ని రేవంత్ రెడ్డి సర్కార్ ని కూలదోయడానికి కుట్రలు చేస్తున్నారు. కేసీఆర్ ఆత్మ అయినటువంటి కొత్త ప్రభాకర్ రెడ్డి తో మాట్లాడించిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నా అన్నారు. దీనిపై ప్రభుత్వం వెంటనే విచారణ జరిపించాలి అన్నారు.

## సన్నబియ్యంతో నిరుపేదలు పేదలు సంతృప్తి

**తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకులు గొల్ల జాన్**



**కూకట్ పల్లి, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి) :** రేషన్ షాపులలో సన్న బియ్యం అందించడంతో తెలంగాణ రాష్ట్ర ప్రజలు, నిరుపేదలు ఎంతో సంతృప్తి పడుతున్నారని తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకులు గొల్ల జాన్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సన్నబియ్యం లబ్ధిదారు ఇంట్లో తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇందుజ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రితీష్ రావు, తెలంగాణ రాష్ట్ర నాయకుడు పృథ్వీ రాజ్ తో కలిసి తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకులు గొల్ల జాన్ భోజనం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీకి ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని తెలంగాణ రాష్ట్ర తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకులు గొల్ల జాన్ అన్నారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం కాలూరులో సన్నబియ్యం లబ్ధిదారు ఇంట్లో వారి కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. గతంలో దొడ్డు బియ్యంతో పోల్చితే సన్నబియ్యం పంపిణీ వేగంగా జరుగుతోందని, ప్రజలంతా రేషన్ షాపుల్లో సన్న బియ్యం తీసుకుంటున్నారని చెప్పారు. గత పాలకుల లెక్కా మాటలు చెప్పకుండా.. చేతల్లో చూపించినందుకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

## గ్రామాల్లో మంచినీటి సమస్య ఉత్పన్నం కావొద్దు

- ఇందిరమ్మ ఇళ్ల తుది జాబితా పరిశీలనకు రానున్న గెజిటెడ్ అధికారులు
- జాబితాల పరిశీలనానంతరం ఉన్నతాధికారులకు నివేదిక
- రాజీవ్ యువ వికాస పథకం దరఖాస్తు ప్రతులు ఎంపీడీఓలో సమర్పించాలి
- గ్రామాల్లో ఉపాధి హామీ పనుల్ని వేగవంతం చేయాలి

**యాచారం, ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి):** మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం ఎంపీడీవో నరేందర్ రెడ్డి పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎంపీడీవో ఇతర అధికారులు మాట్లాడారు. రాజీవ్ యువ వికాస పథకానికి ఈనెల 14న గడువు ముగియడంతో దరఖాస్తు చేసుకునే నిరుద్యోగ యువతకు ప్రభుత్వం ఈ నెల 24 వరకు గడువు పొడిగించిందని ఈ క్రమంలో మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకునే వారంతా దరఖాస్తు చేసుకున్న ప్రతులను ఎంపీడీవో కార్యాలయంలో సమర్పించాల్సి ఉంటుందని విషయాన్ని గ్రామాల్లో నిరుద్యోగులకు తెలియజేయాలన్నారు. గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న తుది జాబితాల పరిశీలన కోసం గెజిటెడ్ అధికారులు గ్రామాలకు రానున్నారని గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీ సభ్యులు సమర్పించిన జాబితాలను పరిశీలిస్తారని అనంతరం ఈ నెల 30 వరకు జాబితాలను ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో ప్రధానంగా ఎండాకాలంలో మంచినీటి సమస్య ఉత్పన్నం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాల్లో ఉపాధి హామీ పనుల్లో కూలీలు అధిక సంఖ్యలో పాల్గొనేలా అధికారులు సన్నద్ధం చేయాలని సూచించారు. సోషల్ ఆడిట్ కోసం రికార్డులను పక్కాగా పొందుపరచాలన్నారు. పారిశుద్ధ్య సిబ్బంది పారిశుద్యానికి మరింత ప్రాధాన్యతనిచ్చేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ శ్రీలత, ఏపీఓ లింగయ్య ఇతర అధికారులతో పాటు పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.





**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి ::** ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ టి పి సి సి చైర్మన్ మధుయాష్కీ గౌడ్ తల్లిగారు అనసూయ గారి మొదటి వర్ధంతి సందర్భంగా నివాళులర్పించి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారద గారు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మరియు చంపాపేట్ డివిజన్ ప్రెసిడెంట్ శ్రీపాల్ రెడ్డి కార్యదర్శి కిరణ్ కొత్తపేట డివిజన్ ప్రెసిడెంట్ కిషోర్ గౌడ్ మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్ బొంగు వెంకటేష్ గౌడ్ కారుకొండ శివకుమార్ మొదలగు వారు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## వేసవిలో నీటిఎద్దడి కలగకుండా సత్వర చర్యలు చేపట్టాలి

✦ బిఆర్ ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 15(ప్రజా జ్యోతి) :** పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ జంట సర్కిళ్లయిన కుత్బుల్లాపూర్, గాజుల రామారం జలమండలి అధికారులతో సమావేశమై జంట సర్కిళ్ల పరిధిలోని వివిధ కాలనీలలో మంచినీటి సరఫరా, నీటి లభ్యత, భూగర్భ డ్రైనేజీ పనులు, నూతన పైప్ లైన్ల నిర్మాణము వంటి వాటిపై సమీక్షను నిర్వహించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ... వేసవిలో జంట సర్కిల్ ల పరిధిలో నీటి సరఫరా, నీటి లభ్యత ను దృష్టిలో ఉంచుకొని నీటి సరఫరా లో ఎటువంటి అంతరాయం కలగకుండా వేసవి చర్యలు చేపట్టాలని, అదేవిధంగా రానున్న వర్షాకాలం ను దృష్టిలో ఉంచుకొని పెండింగ్ లో ఉన్న భూగర్భ డ్రైనేజీ , వరద నీటి కాలువ, మంజీరా పైప్లైన్ పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జలమండలి డీజీఎంలు రాజేష్, శ్రీకాంత్, రవీందర్ నాయక్, మేనేజర్లు రవి, శివ ప్రసాద్, మహేష్, ఈశ్వరయ్య, రోహిణి, రూప్సీ, రమ్య భారతి, పూజిత తదితరులు పాల్గొన్నారు.

## పలు కేసుల్లో పట్టుబడ్డ వాహనాల వేలం

**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 15(ప్రజా జ్యోతి) :** హయత్ నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పలు కేసుల్లో పట్టుబడ్డ జీపు, కారు, ఆటో, స్కూటర్, రెండు మోటార్ సైకిళ్ళు మొత్తం ఆరు వాహనాలు ఈ నెల 17న ఉదయం 11 గంటలకు వేలం వేయడం జరుగుతుందని హయత్ నగర్ ఎక్సైజ్ సీఐ ధనవంత్ రెడ్డి తెలిపారు.పూర్తి వివరాలకు 8712658743 ఫోన్ నెంబర్ ద్వారా లేదా నేరుగా సంప్రదించాలని ఆయన తెలిపారు.

# ఆలోచన ఒక ఉద్యమం అయితే రాజ్యాధికారం మనదే

**బీసీ మేలుకో రాజ్యాధికారం ఏలుకో**

**బీసీల కొరకు అవిశ్రాంత పోరాటం చేద్దాం రండి కదిలిరండి మన వాటా మనం తేల్చుకుందాం**

**ఇప్పుడు పోరాడకపోతే ఎప్పటికీ రాదు బీసీల రాజ్యాధికారం రా కదలిరా ఓ నా బీసీ జనులారా**

**ఎం ఏ ఎస్ ఎస్ కటకం నర్సింగ్ రావు వ్యవస్థాపక అధ్యక్షులు**



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి:** నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో బీసీల రాజకీయ చైతన్య మార్పు కోసమే "మన ఆలోచన సాధన సమితి" ఆవిర్భావ సభ ను గద్దం నరసింహ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగరావు జెండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి మేధావులు, ఉద్యమ నేతలు, విద్యావంతులు, వివిధ కుల సంఘాలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరైనారు. ఈ సందర్భంగా కటకం నరసింహారావు మాట్లాడుతూ "ఆలోచనే చైతన్యం, చైతన్యమే ఆయుధం, రాజ్యాధికారమే లక్ష్యంగా" మన ఆలోచన సాధన సమితి ఆవిర్భవించిందని అన్నారు. గత 40 సంవత్సరాల నుండి సామాజిక, ఆర్థిక, సాంఘిక, ఉద్యమాల ద్వారా నా ఆలోచన అంకురార్పణ కు నాంది అని అన్నారు. గ్రామీణ స్థాయిలో బీసీలను చైతన్య పరచడమే లక్ష్యంగా మన ఆలోచన సాధన సమితి పనిచేస్తుందని అన్నారు. స్వాతంత్రం సిద్ధించి 75 సంవత్సరాలు అయినప్పటికీ ఉత్పత్తి సేవ కులాలు, కులవృత్తులుగానే మిగడంతో వారి జీవితాలు ప్రశ్నార్ధకంగా మిగిలాయని వారు అన్నారు. రాజ్యాధికారం సిద్ధిస్తేనే సమాజంలో సగ భాగానికి పైగా ఉన్న బీసీ కులాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. భారతీయ సమాజంలో కులం ఒక సత్యం, కులాల సమూహామే భారతదేశము అని అన్నారు. ఆచారాలు సాంప్రదాయాలు ఉత్పత్తి, వృత్తి సేవలు మొదలైన వాటితో కులం గుర్తింపు పొందింది అని అన్నారు. వందల సంవత్సరాల సామాజిక చరిత్రలు అనేక మార్పుల తర్వాత కూడా కులం పునాదులు నేటికు చెక్కు చెదరలేదు సరి కదా మరింత బలపడుతున్నాయి. ఈ క్రమంలో ఆధిపత్య కులాలు ఉత్పత్తి సేవ కులాలను అణగదొక్కుతూ ముందుకు సాగుతున్నాయి. ఫలితంగా వృత్తి కులాలు అన్ని రంగాల్లో వెనకబడుతూ వస్తున్నాయని అన్నారు. మన మందరం పిడికిలి బిగిద్దాం. ఆ పిడికిలి పోరాటానికి, విప్లవానికి, రాజ్యాధికార సాధన కోసం ఒక చిహ్నం అని అన్నారు. భవిష్యత్తు సమ సమాజ నిర్మాణం కోసం, సమాజ హితం కోసం, రాజ్యాధికార సాధన కోసం మనమందరం చేయి చేయి కలిపి మన ఆలోచన సాధన సమితి ద్వారా రాజ్యాధికారాన్ని సాధిద్దాం అని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గద్దం నరసింహ గౌడ్ మాట్లాడుతూ "బీసీలం సంఘటితమవుదాం రాజ్యాధికారాన్ని సాధిద్దాం" అని అన్నారు. రాజ్యాంగం రచించినప్పుడు శాస్త్రవేత్తల ప్రకారం కులం పునాదుల మీద సంఘములో సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ వెనుకబడిన కులాల సమూహం అని చెప్పారు. ఈ తరుణంగా మన ఆలోచన సాధన సమితి ద్వారా బీసీల చైతన్య స్ఫూర్తి కి దిక్సూచిలా పనిచేస్తున్నాయని భావిస్తున్నానని అన్నారు. బీసీలం అందరం ఆత్మ న్యూన్యత భావం వదిలి అందరం ఏకమై రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రముఖ జర్నలిస్టు సిరిమల్ల వెంకటనారాయణ, ఆర్టీసీ జాక్ మాజీ చైర్మన్ దొంత ఆనందం, జేఎన్టీయూ మాజీ వైస్ ఛాన్స్ లర్ గద్దం తులసి రాందాస్, ప్రముఖ రచయిత్రి దాసోజు లలిత, భూరం శంకర్, నాంపల్లి సుజాత కొప్పు పద్మ, మంగలపల్లి శంకర్, గుణగంటి చంద్రశేఖర్, ప్రముఖ రచయిత సంగిశెట్టి శ్రీనివాస్, మేధావులు, విద్యావంతులు, కవులు, కళాకారులు, ఉద్యమకారులు, వివిధ బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# సన్నబియ్యంతో పేదల కడుపు తీపిని తీర్చిన కారణజన్ముడు మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 15(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 125 డివిజన్ లెనిన్ నగర్ లో సన్నబియ్యం లబ్ధిదారులు లక్ష్మమ్మ భాస్కర్ దళిత కుటుంబ సభ్యుల ఆహ్వానం ఎదేరకు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ వారి కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు..అనంతరం లబ్దిదారుని ఇంట్లో డా. బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలువేసి లక్ష్మమ్మ కుటుంబానికి ప్రభుత్వం నుండి ఎన్ని సంక్షేమ పథకాలు అందుతున్నాయో అడిగి తెలుసుకున్నారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి,మంత్రివర్యులు శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్నబియ్యం పథకం లబ్దిదారుని ఇంట్లో మధ్యాహన భోజనం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.. ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం. గృహజ్యోతి పథకం ద్వారా నిరుపేదల ప్రజలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్.రైతు భరోసా ద్వారా రైతులకు12వేల పెట్టుబడి సహాయం. రైతులకు 2 లక్షల రుణమాఫీ. ప్రజా ప్రభుత్వ తొలి ఏడాదిలోనే 50 వేలకు పైన ప్రభుత్వ ఉద్యోగాలు.ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా పేదల ఇంటి నిర్మాణానికి 5 లక్షల ఆర్థిక సహాయం.తెలంగాణ రైతంగానికి రక్షణ కవచంగా భూభారతి పథకం. పేద,మధ్యతరగతి ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యంగా 10 లక్షల ఆరోగ్యశ్రీ పథకం.అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఎస్సి వర్గీకరణకు. బడుగు బలహీన వర్గాల భావితరాల భవిష్యత్తు కోసం బీసిలకు42% రిజర్వేషన్.నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనకోసం రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా 5 లక్షల వరకు ఆర్థిక సహాయం ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందన్నారు.. బిజెపి,బిఆర్ఎస్ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక,జీర్ణించుకోలేక ప్రజను ప్రక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు..ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, మంత్రివర్యులు శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో మన రాష్ట్రం సాంకేతిక, పారిశ్రామిక రంగాలలో గణనీయంగా అభివృద్ధి చెందు తుందన్నారు..ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి, బుచ్చిరెడ్డి, రషీద్ బేగ్, రాజిరెడ్డి, రామ్ నర్సయ్య, రామిరెడ్డి,శ్రీనివాస్, నాగరాజు, శ్రీదేవి, చంద్రవతి, లత, రవి, మధు, సంతోష్,సతీష్,లాల్ మహమ్మద్, రవీందర్ రెడ్డి, వెంకట్ రాజు, ఆనంద్, రవి చారి పాటు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు..



## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం: కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ

**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 15(ప్రజా జ్యోతి): :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, కాలనీల సభ్యులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.. లిఈ సందర్భంగా వారి ప్రాంతాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ప్రజలు విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. గౌరవనీయులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు , ఎమ్మెల్యే కె.పి వివేకానంద దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు అదే విధంగా పలు శుభ కార్యక్రమాల వేడుకల్లో పాల్గొనాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు..

## ఎస్సార్ నాయక్ నగర్ లో వీధి దీపాల సమస్యపై బి. ర్.స్ నాయకుల ఫిర్యాదు

### తక్షణ చర్యలు చేపట్టిన సర్కిల్ ఉప కమిషనర్ నరసింహా



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 15(ప్రజా జ్యోతి):** కుత్బుల్లాపూర్ మున్సిపల్ కార్యాలయంలో సర్కిల్ ఉప కమిషనర్ నరసింహా సుభాష్ నగర్ డివిజన్ ఎస్సార్ నాయక్ నగర్ లో వీధి దీపాలు వెలగడం లేదని ఫిర్యాదు చేస్తున్న బి ర్ స్ నాయకులు మాజీ ఏరియా కమిటీ సభ్యులు గుబ్బల లక్ష్మీనారాయణ మరియు కాలనీ మాజీ అధ్యక్షుడు ఆలూరీ వెంకట శేషయ్య కుత్బుల్లాపూర్ మున్సిపల్ కార్యాలయంలో గత కొన్ని రోజులుగా ఎస్సార్ నాయక్ నగర్ లో దాదాపుగా 25 లైట్లు వెలగడం లేదని సర్కిల్ ఉప కమిషనర్ నరసింహా ఫిర్యాదు చేసిన ఆలూరీ వెంకట శేషయ్య గుబ్బల లక్ష్మీనారాయణ. ఈ సందర్భంగా ఉప కమిషనర్ నరసింహా వెంటనే వారి సిబ్బందితో మాట్లాడి గత కొన్ని రోజులుగా ఎందుకు వెలగడం లేదు అడిగి కారణాలు తెలుసుకున్నారు. ఇంకెప్పుడు లైట్లు వెలగటం లేదని ఫిర్యాదు రావద్దని వెంటనే వాటిని రిపేర్ చేయాలని ఏదైనా సమస్య ఉంటే నా దృష్టికి తీసుకురావాలని సంబంధిత సిబ్బంది కి ఆదేశాలు ఇచ్చారు. ఎంత తొందరగా వీలైతే అంత తొందరగా లైట్లు వెలిగేటట్టు చూస్తానని సర్కిల్ ఉప కమిషనర్ నరసింహా హామీ ఇచ్చారు. అలాగే శానిటేషన్ కు చెందిన పలు సమస్యలను పరిష్కరించాలని సర్కిల్ వైద్యాధికారి కవిత కోరడం జరిగింది.

# రాజ్యాంగ స్ఫూర్తితో హక్కులు సాధించుకోవాలి

- జాతీయ మైనార్టీ అధ్యక్షుడు డా. సయ్యద్ జాంగిర్ హుస్సేన్ పిలుపు



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 15(ప్రజా జ్యోతి) :**రాజ్యాంగ స్ఫూర్తితో హక్కులు సాధించుకోవాలి జాతీయ మైనార్టీ అధ్యక్షులు డాక్టర్ సయ్యద్ జాంగిర్ హుస్సేన్ సుభాష్ చంద్రబోస్ నగర్ లో ఎస్సీ ఎస్టి బీసీ మైనార్టీ సంక్షేమ సంఘం కార్యాలయాన్ని ప్రారంభించి మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం స్వాతంత్ర ఫలాలు అందరికీ అందాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని తయారు చేశారు అన్ని మత గ్రంథాల కన్నా గొప్పది రాజ్యాంగం అని అన్నారు ఆర్ఎస్ఎస్ మనువాదులు మైనార్టీలపై దాడి చేయడానికి ప్రయత్నిస్తున్నారని మోడీ వక్ఫ్ బోర్డ్ బిల్లు వలన ముస్లిం మైనార్టీలపై దాడి జరుగుతుందని వెంటనే బిల్లు వాపస్ తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు నూతనంగా ఎన్నికైన ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ సంఘంసంక్షేమ సంఘం సభ్యులు కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు నూతనంగా ఎన్నికైన ఎస్సీ ఎస్టి బీసీ సుభాష్ చంద్రబోస్ నగర్ వేల్ఫార్ సొసైటీని అధ్యక్షులుగా శివ నారాయణ ఉపాధ్యక్షులుగా బాపూజీ నారాయణ ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్ కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అంబేద్కర్ కు పూలమాలలు వేసి జెండా ఎగరవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్రీయ దళిత సేన ఓబిసి జాతీయ అధ్యక్షుడు ఐలయ్య గౌడ్ రాష్ట్రీయ దళిత సేన జాతీయ ప్రధాన కార్యదర్శి వై బాలరాజు ఉపాధ్యక్షులు ఎం జనార్ధన్ అశోకు యాదగిరి పాల్గొన్నారు

# ఉపాధి హామీ పనుల్ని కూలీలకు దూరం చేయొద్దు

- జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు అంజయ్య
- ఉపాధి హామీ కూలీల సమస్యలు తెలుసుకున్న వ్యకాసం
- కూలీలకు దూరం చేయాలన్న ఆలోచన విరమించుకోవాలి
- ఆలోచన విరమించుకోకపోతే ప్రతిఘటన తప్పదు



**యాచారం, ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి):** ఫ్యూచర్ సిటీ పేరుతో 7 మండలాలు 56 గ్రామ పంచాయతీలల్లో ఉపాధి హామీ కూలీలు నిర్వహించే ఉపాధి హామీ పనుల్ని కూలీలకు దూరం చేయాలన్న ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు పి అంజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం తాడిపర్తి లో ఉపాధి హామీ కూలీలు నిర్వహిస్తున్న పనులను అంజయ్య పరిశీలించడంతోపాటు వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఫార్మ పేరుతో బలవంతంగా అతి తక్కువ ధరలకు రైతుల వద్ద నుంచి అతి తక్కువ భూముల్ని చట్టవిరుద్ధంగా సేకరించారని ఫార్మాసిటీ వివాదం ముగియకముందే మరోపక్క ఫ్యూచర్ సిటీ వివాదం రైతుల్లోనూ ప్రజల్లోనూ ఆందోళనకు దారితీసిందని ఈ క్రమంలో ఉపాధి హామీ పని ఉండదేమోనని కూలీల్లో ఆందోళన మొదలైందన్నారు. 4 గ్రామాలల్లో భూములు పాయె ఉపాధి పాయేనని సామాన్య ప్రజల జీవనోపాధి పరిస్థితి చిద్రం కావాల్సిందేనా.? అని ప్రశ్నించారు. ఫ్యూచర్ సిటీ రాకతో ప్రజల జీవన విధానంలో మార్పు ఏమి ఉండదని అభివృద్ధి చేయడం అంటే ప్రజల శవాల మీదనా.? అని ప్రభుత్వాన్ని నిలదీశారు. అలాంటి ఆలోచన విధానాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని లేదంటే ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. ఉపాధి హామీ కూలీలకు పని ప్రదేశంలో అన్ని వసతులు కల్పన, పెండింగ్ లో ఉన్న బిల్లుల్ని వెంటనే చెల్లించడంతోపాటు కూలీల సమస్యలన్నీ పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం

### చలో వరంగల్ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన బాకారం మాజీ సర్పంచ్ కొత్తపల్లి రాఘవరెడ్డి



**మొయినాబాద్ ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి) :** భారత రాష్ట్ర సమితి పార్టీ రజతోత్సవ సభకు మొయినాబాద్ నుంచి వేలాదిగా కార్యకర్తలు తరలిరావాలని బాకారం మాజీ సర్పంచ్ కొత్తపల్లి రాఘవరెడ్డి పిలుపునిచ్చారు, మంగళవారం నాడు యెన్కెపల్లి బిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ లో పార్టీ నాయకులతో కలిసి సీనియర్ నాయకులు కుమ్మరి రాము మరియు యెన్కెపల్లి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల శ్రీనివాస్, పోస్టర్ విడుదల చేశారు, ఈ సందర్భంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ... ఈనెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో బిఆర్ఎస్ పార్టీ నిర్వహించే రజతోత్సవ బహిరంగ సభను పండుగలా నిర్వహించుకున్నట్లు తెలిపారు, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చరిత్రలో నిలిచిపోయేలా కేసీఆర్ హయాంలో ప్రభుత్వం అభివృద్ధి చేశామని గుర్తు చేశారు, ఇందులో భాగంగా మిషన్ భగీరథ, రైతుబంధు పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు, కాంగ్రెస్ పార్టీ మోసపూరితమైన హామీలతో అధికారంలోకి వచ్చిందని, ప్రజలకు ఇచ్చిన హామీలలో రుణమాఫీ పూర్తి కాలేదని, రైతుబంధు, కళ్యాణ లక్ష్మి, రూ.1 లక్ష రూపాయలు. తులం బంగారం పథకాలు ఏమయ్యాయి, అని విమర్శించారు,6 గ్యారంటిల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది అని విమర్శించారు, హెచ్ .సి. యు లో 400 ఎకరాల భూమి కబ్జా చేసేందుకు విద్యార్థులపై లాఠీచార్జి చేశారని, హైదరాబాదులో హైడ్రా పేరుతో పేదల ఇండ్లు కూల్చివేశారని మండిపడ్డారు, ప్రతిపక్ష పార్టీగా ప్రజల సమస్యలపై బిఆర్ఎస్ నిరంతరం పోరాటం చేస్తుందని మాజీ సర్పంచ్ కొత్తపల్లి రాఘవరెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రధాన కార్యదర్శి డప్పు కరంచంద్, మొయినాబాద్ మండల్ యువ నాయకులు అరవింద్ రజాకా, కుమ్మరి శ్రీనివాస్, రవీందర్ ముదిరాజ్, ప్రవీణ్ రెడ్డి, న్యాలటి విగ్నేష్, మధు రజాకా, దాసరి నరసింహ, బొట్టు రాకేష్, పాల్గొన్నారు,

## పిల్లలు సరదా కోసం ఈతకు వెళ్లి తల్లిదండ్రులకు తీరని దుఃఖం మిగిలించవద్దు

**చిల్వర్ గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు మహిపాల్ రెడ్డి**



**అల్లాదుర్గం ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి):** పిల్లలకూ ఒంటి పూట బడులు ముగిసి, మరి కొద్ది రోజులల్లో వేసవి సెలవులు ప్రారంభం కావడంతో బావులలో, వాగులు, వంకలలో ఈతకు వెళ్లే పిల్లల విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని,లేదంటే ఈత సరదా ప్రమాదంగా మారే అవకాశం ఉందని అన్నారు. ఈత నేర్పించాలని ఉద్దేశం ఉంటే తల్లిదండ్రులు పిల్లల్ని తీసుకుని వెళ్లాలని సూచించారు. ఒంటరిగా మరియు స్నేహితుల తో పిల్లలను ఈతకు పంపవద్దని తెలిపారు. పిల్లల గురించి తల్లిదండ్రులు సమయం కేటాయించాలన్నారు. కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన భాధ్యత తల్లిదండ్రులపైనే ఉందన్నారు. ఏదైనా ప్రమాదం జరగకముందుకు జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యమని తెలిపారు, స్నేహితులతో కలిసి దూరప్రాంతాలకు పంపకండి. ఇంట్లో పెద్దలతో వారు ఎక్కువ సమయం గడిపేలా చూడండి. వీలైనంత వరకు పిల్లలను ఇంట్లోనే ఉంచుకుని ఏమైనా కొత్త విషయాలు నేర్పించాలని సూచించారు. తల్లిదండ్రులు వెంబడి తీసుకుని వెళ్లిన పిల్లలపై ఒక కన్నేసి ఉంచాలని సూచించారు. పిల్లలకు నీటి లోతు తెలవనందున అందులోకి జారీ చనిపోవడం జరుగుతుందన్నారు.ఎంతో భవిష్యత్తు ఉన్న పిల్లలు అర్ధాంతంగా చనిపోతే తల్లిదండ్రుల మనోవేదన ఎవ్వరూ తీర్చలేనిదని పేర్కొన్నారు. పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని సూచించారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మాణిక్ రావు

**జహీరాబాద్, ఏప్రిల్ 15(ప్రజా జ్యోతి న్యూస్) :** నియోజకవర్గంలో మంగళవారం శాసన సభ్యులు కోనింటి మాణిక్ రావు జహీరాబాద్ పట్టణ వివిధ వార్డ్ లకు చెందిన 13 మంది లబ్దిదారులకు గాను లి?.3,30,000/- ల విలువ గల చెక్కులను పట్టణ పార్టీ సీనియర్ నాయకులు నామ రవికిరణ్, మాజి పట్టణ అధ్యక్షులు యాకూబ్, మోహీఉద్దీన్, మాజి కౌన్సిలర్ అబ్దుల్లా, ఎస్సీ సెల్ నియోజక వర్గ అధ్యక్షులు బండి మోహన్, తులసి దాస్ ,యువ నాయకులు మిథున్ రాజ్, గణేష్ శంకర్, దీపక్, పురుషోత్తం రెడ్డి, ఇబ్రహీం, హాషం,అశోక్ రెడ్డి తదితరులతో కలిసి అంజేయడం జరిగింది. (1) నేతాజీ నగర్ కి చెందిన పుష్పాలత కి ?10,500/- (2) రాంనగర్ కి చెందిన ఎల్లన్నకి ?27,000/- (3) హౌసింగ్ బోర్డు కి చెందిన ముస్కాన్ అఫ్రీన్ కి ?12,000/- (4) ఏపీహెబి కాలనీకి చెందిన అజ్మత్ కి ?16,000/- (5) అల్లిపూర్ కి చెందిన షరీఫ్ బి కి బి? 34,500./-(6) ఖాన్ మొహళ్ళ కి చెందిన శిరీషకి ?24,000/- (7) నాగమణి కి ?18,500/- (8) అహ్మద్ నగర్ కి చెందిన రషేదా బేగం కి ?25,500/- (9) రంజోల్ కి చెందిన రాము కి ?54,000/- (10) హెుతి కె కి చెందిన శామ్యూల్ కి ?15,000/- (11) రాచ్చన్న పేట్ కి చెందిన వేణుగోపాల్ రెడ్డి కి ?60,000/- (12)హమాలీ కాలనీ కి చెందిన గుండన్న కి ?33,000/- (13) పస్తాపూర్ కి చెందిన మన్సూర్ కి ?15,500/- ఈ సంధర్బంగా ఎమ్మెల్యే మాణిక్ రావు, నాయకులకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు.




# బిబిసి కార్యక్రమానికి శ్రీకారం

**✦ బిబిసీవ్యవస్థపాక అధ్యక్షులు - మచ్చ గణేష్**

**జగదేవపూర్: ఏప్రిల్15(ప్రజాజ్యోతి) :** జగదేవపూర్ మండల కేంద్రంలో డా. బి. ఆర్. అంబేద్కర్ 134వ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా బిబిసి అనే కొత్త కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా బిబిసి వ్యవస్థాపకులు గణేష్ మాట్లాడుతూ బిబిసి అంటే బ్లూ బుక్ ఛాలెంజ్ అని వివరించారు. ప్రతి భారతదేశ పౌరుడికి భారత రాజ్యాంగం బుక్ అందించాలన్నదే తమ లక్ష్యమన్నారు. బ్లూ బుక్ ఛాలెంజ్ స్వీకరించి తమ పుట్టినరోజు కానీ, పెళ్లి రోజు కానీ, మనకు నచ్చిన మహనీయుల పుట్టిన రోజు కానీ రాజ్యాంగం బుక్ ను అందజేయాలని కోరారు. ముఖ్య అతిధిగా వచ్చిన ఎస్ఐ చంద్ర మోహన్ బుక్ ఆందజేసి బ్లూ బుక్ ఛాలెంజ్ లో భాగస్వామ్య%శీ%



కావాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొనే స్వచ్ఛందంగా పాల్గొనవచ్చని వివరాలకోసం 7569891994 ని సంప్రదించాలని నిర్వాహకులు అన్నారు.

# చిరుధాన్యాలతోనే సంపూర్ణ ఆరోగ్యం

**- ఐసీడీఎస్ సీడీపీఓ ఎల్ సరిత**

**జగదేవపూర్: ఏప్రిల్15(ప్రజాజ్యోతి) :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్యలక్ష్మి పథకంలో గర్భిణీ, బాలింతలకు ఒక పూట సంపూర్ణ భోజనం పథకం సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీఓ ఎల్ సరిత కోరారు. మంగళవారం జగదేవపూర్ మండలం తిగుల్ లో సెక్టార్ పరిధిలో పోషణ పక్షం ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సీడీపీఓ సరిత మాట్లాడుతూ ఈ నెల 8 నుంచి 22 వరకు నిర్వహిస్తోన్న పోషణ పక్షంలో భాగంగా గజ్వేల్ ప్రాజెక్టు పరిధిలోని ప్రతి అంగన్వాడీ, గ్రామ, మండల, పట్టణ స్థాయిలో పోషణ పక్షం కార్యక్ర మాన్ని నిర్వహిస్తున్నమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య లక్ష్మి పథకంలో గర్భిణీ, బాలింతలకు ఒక పూట సంపూర్ణ భోజనం పథకం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గర్భిణీ మొదటి రోజు నుంచి బేబీ రెండు సంవత్సరాలు నిండే వరకు గల వేయి రోజుల ప్రాముఖ్యత, తీసుకోవాల్సిన జాగ్రతలపై అవగాహన కల్పించారు. ప్రస్తుత జీవితంలో చిరుధాన్యాల అవస రాన్ని వివరించడంతోపాటు పోషక విలువలు ఉన్న ఆహారాన్ని నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని



కోరారు. బాలికల్లో రక్తహీనత లోపాన్ని నివారించడానికి ఆకుకూరలు, ఐరన్ చాలా ఉపయోగపడతాయని తెలి పారు. సరైన పోషణ ఆరోగ్య తెలంగాణ పోషణ లోపం ఏ ఊరిలో కనిపించకూడదనే నినాదంతో ప్రతిజ్ఞ చేశారు. సెక్టార్ సూపర్ వైజర్ సంతోష మాట్లాడుతూ ఇల్లాలి ఆరోగ్యమే కుటుంబ ఆరోగ్య అన్నారు. ఈ కార్యక్రమంలో పోషణ్ అభియాన్ బ్లాక్ కో ఆర్డి నేటర్ కిరణ్, వైద్యులు రాజశేఖర్, అంగన్‌వాడీ టీచర్లు రుక్మిణి, కళామ్మ, పద్మ , మమత , ఆశ, గర్భిణులు, బాలింతలు, పిల్లలు, కిషోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభకు విద్యార్థులు పెద్ద ఎత్తున తరలి రావాలి

**మండల విద్యార్థి విభాగం అధ్యక్షుడు గోవిందారం రవి**



**నంగునూరు ప్రజా జ్యోతి :** హనుమకొండలో ఈనెల 27వ తేదీన నిర్వహించే బీ ఆర్ఎస్ రజతోత్సవ సభకు విద్యార్థులు,యువకులు పెద్ద ఎత్తున తరలిరావాలని మండల విద్యార్థి విభాగం అధ్యక్షుడు గోవిందారం రవి పిలుపునిచ్చారు.మంగళవారం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు విద్యార్థి, యువజన విభాగం ఆధ్వర్యంలో రజతోత్సవ సభకు సిద్దిపేట నుండి పాదయాత్రగా వెళ్తున్నట్లు తెలిపారు. అన్ని గ్రామాల నుండి విద్యార్థులు, యువకులు పాదయాత్రకు భారీగా తరలిరావాలని కోరారు. పాదయాత్రకు వచ్చే విద్యార్థి యువ నాయకులు తమ పేరును, మొబైల్ నెంబర్, టీ షర్టు సైజును బుధవారం సాయంత్రం లోగా ఇవ్వాలని కోరారు. సిద్దిపేట నియోజకవర్గం నుండి విద్యార్థి, యువ నాయకులతో పాదయాత్రలో భాగంగా సిద్దిపేట నుండి వరంగల్ లో ఈనెల 27 వ తేదీన జరిగే రజతోత్సవ సభకు పాదయాత్రతో వెళ్లడం జరుగుతుందన్నారు. పాదయాత్రను ఈనెల 25 వ తేదీన సాయంత్రం నాలుగు గంటలకు మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు రంగదాంపల్లి చౌరస్తాలో గల అమరవీరుల స్తూపం వద్ద జెండా ఊపి పాదయాత్రను ప్రారంభిస్తారని తెలిపారు. పాదయాత్రను ప్రారంభించిన అనంతరం హరీశ్ రావు పాదయాత్రలో పాల్గొంటారని తెలిపారు.మండలంలోని అన్ని గ్రామాల నుండి విద్యార్థులు, యువకులు అధిక సంఖ్యలో పాదయాత్రలో పాల్గొనాలని కోరారు

## దళితరత్న అవార్డు అందుకున్న ఎమ్మార్పీఎస్ పార్లమెంట్ ఇంచార్జి లింగంపల్లి శ్రీ నివాస్ మాదిగ

**నంగునూరు ప్రజాజ్యోతి:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ప్రభుత్వం హైదరాబాదులో నిర్వహించిన జయంతోత్సవంలో దళితరత్న అవార్డు అందుకున్నారు. ఎమ్మార్పీఎస్ మెదక్ పార్లమెంట్ ఇన్చార్జ్ లింగంపల్లి శ్రీనివాస్ మాదిగ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు 24 సంవత్సరాలుగా నిర్విరామంగా మాదిగ దండోరా ఉద్యమంలో పనిచేసిన తనకు అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు






## అగ్నిమాపక వారోత్సవాలు ఘనంగా నిర్వహణ

డిపో మేనేజర్ మల్లేశం

ఏప్రిల్. టప్రజా జ్యోతి: ప్రతి పౌరునికి గ్రామీణ పట్నానికి చెందిన వారికి అగ్నిమాపక కేంద్రం యొక్క ఉపయోగాలు వాటి ఆవశ్యకతపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు నారాయణఖేడ్ డిపోలో ఈ రోజు డిపో మేనేజర్ మ ల్లేశం ఆధ్వర్యంలో అగ్నిమాపకవరోత్సవాలు భాగంగా అగ్నిమాపక స్టేషన్ ఫైర్ ఆఫీసర్ శ్రీధర్. ఎల్.ఎఫ్. ఓ.విటల్. డిటిపి విజయ్ కుమార్ మరియు నబి కనకరాజ్ సత్యనారాయణ రెడ్డి కార్లు అగ్నిమాపక నివారణ చర్యల గురించి డిపో ఉద్యోగులకు వివరించడం జరిగినది మరియు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు ఇట్టి కార్యక్రమంలో మెకానికల్ ఇంజనీర్ దశరథరావు సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ డిపో ఉద్యోగస్తులందరూ పాల్గొని విజయవంతం చేయడం జరిగినది

## ఘనంగా రేణుకా మాతా అభిషేకం



కొల్చారం (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 15: అమ్మను దర్శించుకుంటే అన్ని శుభాలే కలుగుతాయని తిమ్మన్నగారి స్వర్గీయ శ్రీనివాస్ పుష్పల కుమారుడు సాకేత్ అన్నారు. మండల కేంద్రం కొల్చారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ 4 వ వార్షికోత్సవము అనంతరం 69 వ మంగళవారం నాడు తిమ్మన్నగారి స్వర్గీయ తిమ్మన్నగారి శ్రీనివాస్ పుష్ప దంపతుల కుమారుడు సాకేత్ ల చే శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అభిషేక, అలంకరణ, అర్చన కార్యక్రమం నిర్వహించగా చల్లూరి కృష్ణశర్మ,సాగరికల మంత్రోచ్ఛరణల మధ్య ఘనంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు . ఈ కార్యక్రమంలో రామకృష్ణ గౌడ్, రాజగౌడ్, శివకుమార్ గౌడ్, లక్ష్మి నారాయణ గౌడ్ ,సుధాకర్ గౌడ్, దీక్షిత్ గౌడ్ సత్యనారాయణగౌడ్, ఛత్రపతి శివాజీ యూత్, సంఘం మిత్ర సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకుడి అంత్యక్రియల్లో పాల్గొన్న. పి సుధాకర్ రెడ్డి.

ప్రజా జ్యోతి: సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండల కిష్టాపూర్. గ్రామానికి చెందినసీనియర్ కాంగ్రెస్ నాయకుడు మలదొడ్డి లక్ష్మయ్య మరణ వార్త విషయం తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ నాయకులు పి సుధాకర్ రెడ్డి మంగళవారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం అంత్యక్రియల్లో పాల్గొన్నారు. మల్గోడి తుకారం,. దాడే సాయిలు, విట్టల్, మర్గొడ్డి పండరి, ఖయుమ్.తదితరులు అభిమానులు పాల్గొన్నారు.



# దళారులను ఆశ్రయించి మోసపోవద్దు

✦ వానాకాలం సన్న రకం బోనస్ వెంటనే విడుదల చేయాలి

✦ నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి



కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్ 15 : దళారులను నమ్మి మోసపోవద్దని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు మంగళవారం మండల పరిధిలోని వెంకట్రావుపేట్ ఖాజీపేట్ రాయిలాపూర్ నాగసాన్పల్లి మహమ్మద్ నగర్ కౌడిపల్లి దేవులపల్లి వెల్మకన్నా ధర్మసాగర్ తదితర గ్రామాలలో మంగళవారం ఐకెపి, మహమ్మద్ నగర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవానికి నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునితా లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కొనుగోలు కేంద్రాలను గ్రామాల వారిగా ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో రైతులను ఉద్దేశించి సునీత రెడ్డి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని దళారుల చేతిలో పెట్టొద్దని రైతులకు సూచించారు అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా సన్న రకానికి 500 బోనస్ ప్రకటించి వానాకాలం పంట కొనుగోలులో మెదక్ జిల్లా వ్యాప్తంగా ఏడు కోట్ల బకాయి పెట్టిందని వెంటనే బకాయి బిల్లు విడుదల చేసి రైతు ఖాతాలో జమ చేయాలన్నారు అలాగే ఈ పంట కొనుగోలు వెంటనే రైతు ఖాతాలో రూపాయలు జమ అయ్యే విధంగా ప్రభుత్వం అధికారులు చొరవ తీసుకోవాలన్నారు కేంద్రాల వద్ద బన్ని బస్తాల కొరత నెలకొందని అధికారులు వెంటనే కొడత లేకుండా చూడాలన్నారు ధాన్యాన్ని వెంటనే కొనుగోలు కేంద్రాల నుంచి తరలించి రైతులపై తూకం తగ్గకుండా చూడాలన్నారు కొనుగోలు కేంద్రాల వద్ద సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ సొసైటీ చైర్మన్ బాన్సువాడ గోవర్ధన్ రెడ్డి వైస్ చైర్మన్ చిలుముల చిన్నంరెడ్డి మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సార రామా గౌడ్ ఏవో స్వప్న జాదవ్ ఐకెపి ఎపిఎమ్ సంగమేశ్వర్ ఆర్ ఐ శ్రీహరి మాజీ వైస్ ఎంపీపీ నవీన్ కుమార్ గుప్తా మాజీ ఎంపీటీసీలు ప్రవీణ్ కుమార్ సయ్యద్ పాషా పిఏసిఎస్ సొసైటీ సీఈవో దుర్గా గౌడ్ మాజీ సర్పంచులు ఎల్లం సంజీవ్ చంద్రశేఖర్ గుప్తా మహిపాల్ రెడ్డి లింగం గౌడ్ కాంతారావు నాయకులు నాయికోటి రాజు కుత్బుద్దీన్ సొసైటీ డైరెక్టర్లు మల్లేశం రమేష్ గుప్తా నరసింహులు సీసీలు నాగరాజు రమేష్ మహిళా సంఘాల సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ భూమిగా గుర్తించాలి

**పట్టా పాస్ బుక్కులు ఇచ్చి భూభారతి రికార్డు లో పొందుపరచాలి**

**కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మల్లేష్ డిమాండ్**



కొల్చారం (ప్రజాజ్యోతి): పభుత్వ భూమిగా గుర్తించాలిదపట్టా పాస్ బుక్కులు ఇచ్చి భూభారతి రికార్డు లో పొందుపరచాలని డిమాండ్ చేస్తూ మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ముందు బైటాయించి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కే మల్లేశం మాట్లాడుతూ కొల్చారం మండలం. కొంగోడు గ్రామ శివారులోని సర్వే నెంబర్ 209 లోగల భూమిలో కాస్తు లో ఉన్న రైతులకు భూమిని ప్రభుత్వ భూమిగా గుర్తించి పట్టా పాస్ బుక్కులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత 70 సంవత్సరాల నుండి కాస్తులు లో ఉన్నామని అన్నారు. 2012 జూన్ 23 న రెవెన్యూ అధికారులు ఫారెస్ట్ అధికారులు సర్వే చేసి రెవెన్యూ భూమిగా గుర్తించారు. అప్పటినుండి ఇప్పటివరకు ప్రభుత్వ అధికారులు రెవెన్యూ భూమిగా గుర్తించి పట్టా పాస్ బుక్కులు ఇవ్వడంలో ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం వహించారని ఆవేదన వ్యక్తం చేశారు. మొత్తం భూమి 93 ఎకరాలు సర్వేలో తేలిందన్నారు. 2012 సంవత్సరంలో సర్వే చేసి ఇప్పటివరకు అధికారులు పాస్ బుక్కులు ఇవ్వకుండా కావాలనే కాలయాపన చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. 2018లో నర్సా పూర్ ఆర్డీవో రెవెన్యూ భూమిగా సర్టిఫికెట్ ఇష్యూచేశారని అన్నారు. మళ్ళీ స్థానిక తహసీల్దార్ ఇది ఫారెస్ట్ ల్యాండ్ అని చెప్పడం దుర్మార్గంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫారెస్టు రెవెన్యూకు సర్వే జరిగిందని రికార్డ్ తో సహా చూపించిన అధికారులకు అర్థం కావడం లేదని వాపోయారు. ఇది కావాలని రెవెన్యూ అధికారులు కుట్రలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు మళ్ళీ సర్వే చేసి కొంగోడు గ్రామ రైతులు కాస్తు చేస్తున్న భూమిని రెవెన్యూ భూమిగా గుర్తించి పట్టా పాస్ పుస్తకాలు ఇచ్చి రైతు భరోసా రైతు బీమా పథకాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దామరంచ దాసు .మాదిగ దుర్గయ్య. మాదిగసామాన్య .దామ రంచ లక్ష్మి,సత్తెమ్మ ,సరే యాదగిరి, యేసయ్య, మల్లేశం,శేకులు, వినోద తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీఓ

యాలాల్ ఏప్రిల్ 15 ప్రజా జ్యోతి: యాలాల మండలము బెన్నూర్ %ట్ట%ని ఎంపీ ఓ యాదయ్య మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డ్స్ పరిశీలించి తన విలువైన సూచనలు పంచాయతీ కార్యదర్శి రేణుక కు అందించారు. అదేవిదంగా గ్రామములో అనుమతి లేకుండా గృహ నిర్మానాలు చేపడుతున్న యజమానులకు %ట్ట% ద్వారా తప్పకుండ అనుమతి పొంది నిర్మాణం చేపట్టాలని సూచించారు. గ్రామములో శానిటేషన్ పనులు చేపట్టి ప్రజలకు ఎలాంటి అనారోగ్య సమస్యలు ప్రభాలాకుండ చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. అదేవిదంగా గ్రామము లోపలికి వెళ్లే దారిలో రోడ్డు మీద ప్రమాధాకరంగా ఉన్న రాళ్ళు, కంకర బొడ్డేలు, ఇసుక బొడ్డులు తొలగించవలసినదిగా సంబంధిత ఇంటి యజమానులకు సూచించారు. గ్రామంలో అక్రమంగా నిర్మిస్తున్న ఇంటి పనులను తక్షణమే నిలిపివేయాలని ఆదేశించారు.





## సన్న బియ్యం పథకం చారిత్రాత్మకం..

**నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి**

**వెల్దుర్తి (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 15:** పేద, దళిత అనే తేడా లేకుండా ఉండాలనే కడుపునిండా భోజనం చేయాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్నీ తీసుకొచ్చిందని నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి అన్నారు. మంగళవారం వెల్దుర్తి పట్టణంలో కాంగ్రెస్ నాయకులు పర్యటించి, అంగడిపేట లో గిరికల మల్లేశం నివాసం లో సన్న బియ్యం భోజనం చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద వారు సంతోషంగా కడుపు నిండా భోజనం చేయాలనే ఉద్దేశంతో, రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం దేశంలోని ఎక్కడలేని విధంగా మన రాష్ట్రంలో మొదటి సారిగా ప్రారంభించారన్నారు. పేద , ధనిక అనే బేధాలు లేకుండా అందరికీ ఒకే రకమైన ఆహారం అందించేందుకు ప్రభుత్వం కృషి చేసిందన్నారు. ప్రతి ఒక్క పేద కుటుంబానికి ఒక్కో మనిషికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్క పేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించి ఆర్థికంగా ముందుకు వెళ్లాలనదే ప్రభుత్వం యొక్క ఉద్దేశం అని అన్నారు.సన్న బియ్యంతో పాటు ప్రభుత్వం అందిస్తోన్న అన్ని సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ ఉపయోగించుకొని, అభివృద్ధి సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫిషరీ స్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, జిల్లా గ్రంథాలయ బోర్డ్ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మహేష్ రెడ్డి, మండల మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్,రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి తలారి మల్లేష్, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు కొత్త ముక్తా బాయ్, పట్టణ అధ్యక్షుడు మల్లేశం చారి,తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో భోజనం

**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్14:** శివ్వంపేట మండలం గోమారం గ్రామంలో సన్న బియ్యం లబ్ధిదారుడు రాజు యాదవ్ ఇంట్లో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,పిసిసి ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సువాసిని రెడ్డి,మండలంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కలిసి భోజనం చేశారు.మండల సర్పంచుల పోరం మాజీ అధ్యక్షులు లావణ్య మాధవరెడ్డి ఆధ్వర్యంలో నాయకులకు కార్యకర్తలకు అన్నదానం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో శివ్వంపేట కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా,మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు లావణ్య మాధవరెడ్డి,చింతల కర్ణాకర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసిలు లక్ష్మీకాంతం,కమలాపూర్ సింగ్,బండారి గంగాధర్, కొడకంచి శ్రీనివాస్ గౌడ్,సుధీర్ రెడ్డి,వారాల గణేష్, మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.



## భూ భారతి చట్టంపై మండలాల్లో అవగాహన సదస్సులను పక్కాగా నిర్వహించాలి

- జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను
- త్వరితగతిన ప్రారంభించి కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి
- సమీక్షసమావేశం లో అధికారులకు ఆదేశం
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు



**మెదక్ (ప్రజాజ్యోతి), ఏప్రిల్-15:** భూ భారతి చట్టంపై అవగాహన సదస్సులను పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు భూభారతి చట్టం, జిల్లాలో ధాన్యం కొనుగోలు నిర్వహణ తీరు పై అదనపు కలెక్టర్ నగేష్ ఆర్డీవోలు, తాసిల్దార్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి లో.. హక్కుల రికార్డ్ లలో తప్పుల సవరణకు అవకాశం, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసేందుకు గాను ముందుగా భూముల సర్వే, మ్యాప్ తయారీ, గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ, భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ, మొదలగునవి భూ భారతిలో కీలక అంశాలని వెల్లడించారు. ఈ చట్టంపై ప్రతి రోజు రెండు మండలాల చొప్పున ఉదయం, మధ్యాహ్నం సమయంలో ఆరు రోజుల్లో జిల్లాలో గల 12 మండలాల్లో అవగాహన సదస్సులను సజావుగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఆయా సదస్సులలో ప్రజలకు ఈ చట్టంపై నిశితంగా అవగాహన కల్పించాలన్నారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు తీసుకొచ్చిన భూ భారతి ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, వకీలు, రైతు సంఘాల నాయకులు, సభ్యులను కూడా ఈ సదస్సులో భాగస్వామ్యం చేయాలని, చట్టంలో ఉన్న ప్రాధాన్యత అంశాల వివరాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా కరపత్రంపై ముద్రించాలన్నారు. ఆర్ఓఆర్ తప్పుల సవరణ సెక్షన్-4, 5, 7 ల గురించి, అలాగే ఏ సమస్యకి ఎలా అప్పీల్ చేసుకోవాలి అనే అంశం మీద క్షుణ్ణంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఈ సదస్సులో అవగాహన కల్పించాలన్నారు. అలాగే జిల్లాలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామన్నారు. మిగిలిన కొనుగోలు కేంద్రాలను కూడా త్వరితగతిన ప్రారంభించాలని, కేంద్ర నిర్వాహకులు ప్రతి రోజు కేంద్రాలను పర్యవేక్షించా లన్నారు. ఐకేపీ, పీఏసీఎస్ ల ఆధ్వర్యంలో ఏర్పాటైన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు పూర్తైన వెంటనే ఓపీఎంఎస్ లో ఎప్పటికప్పుడు వివరాలను నమోదు చేయాలని, తద్వారా సకాలంలో రైతులకు డబ్బులు అందుతాయని, అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఎక్కువ రోజుల వరకు కేంద్రంలోని పెట్టుకోకుండా తేమ శాతం రాగానే కాంటా పూర్తిచేసి, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాల న్నారు. నిత్యం అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని, పౌరసరఫరాల శాఖ అధికారులు రోజుకు ఐదు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి, పరిశీలించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ భుజంగరావు,ఆర్డీవోలు మెదక్ రమాదేవి, తూప్రాన్ జై చంద్రారెడ్డి, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

**జిల్లా అధ్యక్షుడు వాల్దా స్ మల్లేష్ గౌడ్**



**మెదక్ (ప్రజాజ్యోతి):** గ్రామాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యమవుతుందని జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ రాధా మల్లేశం గౌడ్ అన్నారు. మంగళవార హవేలీ ఘన్పూర్ మండలం తొగిట గ్రామంలో మండల బిజెపి అధ్యక్షుడు వదలపర్తి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గావు చలో బస్తీ చలో కార్యక్రమం చేపట్టగా ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా బిజెపి అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం గ్రామాలలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని వివరించారు. ఆరోగ్య సంక్షేమం కోసం ఆయుష్మాన్ భవ పథకం ప్రవేశపెట్టి పేదలను ఆదుకుంటుందని తెలిపారు. తొగిట గ్రామంలో ఉన్న అంగన్వాడి కేంద్రం ప్రైమరీ స్కూల్ పర్యటించి అక్కడున్న వసతులు పరిశీలించారు. కుల సంఘాల నాయకులతో మాట్లాడారు. స్థానిక శబరిమాత ఆలయం వద్ద స్వచ్ఛభారత్ నిర్వహించడం జరిగింది. మరియు శబరిమాత ఆలయంలో కొబ్బరికాయ కొట్టి పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో సెక్రెటరీ తో మాట్లాడుతు గ్రామంలో ఉన్న పెద్దలతో నరేంద్ర మోడీ పథకాలు వివరించారు. తదనంతరం అక్కడే స్థానిక బిజెపి నాయకులతో కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా బిజెపి సీనియర్ నాయకులు నల్లల విజయ్, ఈర్ల రంజిత్ రెడ్డి,కలికి నాగరాజు,అల్లం మధు, శ్రీను, రాజు, మండల ప్రధాన కార్యదర్శి శ్యామ్, మండల ఉపాధ్యక్షుడు బిక్షపతి ,సిద్ధి రామ గౌడ్, భూత్ అధ్యక్షులు యాదగిరి, సత్యనారాయణ, ప్రవీణ్, అనిల్ కుమార్, కళ్ళ వేణు, సత్యం, బాలు, మండల ఐటీ సెల్ కన్వీనర్ నవీన్,బీజేవైఎం నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్టి మోర్చా అధ్యక్షుడు కుమార్ నాయక్, కిసాన్ మోర్చా జిల్లా నాయకులు ఏసి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాల బాలికలకు 40 రోజుల క్రీడల శిక్షణ శిబిరం,,,, ప్రావీణ్యం గల శిక్షకుల చేత ప్రత్యేక శిక్షణ,,,, విలువిద్య వాలీబాల్ ఫుట్బాల్ సెటిల్ బ్యాట్మెంటలలో శిక్షణ,,,, తల్లిదండ్రులు సంరక్షకులు క్రీడాశక్తిగల విద్యార్థులను పంపించగలరు ప్రజా జ్యోతి రామాయంపేట ఏప్రిల్ 15 రామాయంపేట పట్టణంలోని యువజ్యోతి స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో వేసవి సెలవులలో విద్యార్థులకు బాలబాలికలకు క్రీడల శిక్షణ శిబిరం ప్రారంభించబడుతున్నదని కోఆర్డినేటర్ సత్యనారాయణ ఒక ప్రకటన తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 20వ తేదీ నుండి ప్రత్యేక శిక్షణ కేంద్రం లలో వివిధ క్రీడలలో శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు ముఖ్యంగా చదువుతో పాటు క్రీడలు ఎంతో ప్రాముఖ్యత వహిస్తున్నాయన్నారు రామాయంపేట పట్టణంలో గత 40 సంవత్సరాలుగా స్పోర్ట్స్ క్లబ్ స్థాపించి అనేకమందికి క్రీడలలో శిక్షణ ఇచ్చి రాష్ట్ర జాతీయ స్థాయిలో పంపించడం



జరిగిందన్నారు ఢిల్లీ తో పాటు ఇతర రాష్ట్రాల్లో కూడా యువజ్యోతి క్రీడాకారులు ప్రతిభ చూపడమే కాకుండా ప్రస్తుతం కొనసాగుతున్నారన్నారు ప్రతి సంవత్సరం కూడా వేసవి శిబిరం స్పోర్ట్స్ అథారిటీ నుండి ప్రాక్టీస్ చేయించడం జరుగుతుందన్నారు ఈ సంవత్సరం వాలీబాల్ ఫుట్బాల్ సెటిల్ బ్యాట్మెంటన్ ఆర్చరీ విలువిద్య క్రీడలలో శిక్షకుల ద్వారా ప్రత్యేక శిక్షణ ఇప్పించబడుతుందని తెలిపారు ఆసక్తి గల తల్లిదండ్రులు సంరక్షకులు దరఖాస్తులు చేసుకొని స్పోర్ట్స్ క్లబ్ నియమ నిబంధనలకు లోబడి క్రీడాకారులను విద్యార్థులను చేర్పించవలసి ఉంటుందని ఆయన తెలిపారు సంప్రదించవలసిన సెల్ నెంబర్ 9 0 0 0 752850 తో మాట్లాడి దరఖాస్తు చేసుకోగలరు చివరి తేదీ ఏప్రిల్ 18



## మధుర జ్ఞాపకాలతో మురిసిన పూర్వ విద్యార్థులు

**పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం**

**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 14:** మధుర జ్ఞాపకాలతో పూర్వ విద్యార్థుల ఆత్మీయ పలకరింపుతో ఆహ్లాదకరమైన వాతావరణంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం,శివ్వంపేట మండలం దొంతి జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ 2002-2003 బ్యాచ్ పూర్వ విద్యార్థులు సోమవారం నాడు దొంతి గ్రామంలో గల జీవన్ దివ్య ఫంక్షన్ హాల్లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు,ఈ సందర్భంగా పూర్వ ఉపాధ్యా యులు విద్యార్థులు మాట్లాడుతూ,,ఇలా కలుసుకోవడం చాలా సంతోషంగా ఉంది అని గత జ్ఞాపకాలు మర్చిపోలేని తీపి గుర్తులు అని వారు అన్నారు,ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణవేణి, సౌభాగ్యవతి, ప్రమీల, అరుణోదయ,వెంకట్ రెడ్డి, చంద్ర మోహన్, సంజీవరెడ్డి, నట్రాజ్,నీరజ,ఎండి షఫీ,నిజాం షఫీ,సఫరుద్దీన్ జాంగిర్,అటెండర్ నర్సింలు,పోచయ్య,విద్యార్థులు నవీన్, అజయ్, శ్రీను, సంపత్, రాజేంద్ర, సంపత్, నాగేష్, శాంతా, లక్ష్మి, సంగీత,అనురాధ, లావణ్య,స్వప్న పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సును ఢీకొన్న బైక్,,,, ఒకరు మృతి

**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 15:** ఆర్టీసీ బస్సును కొట్టిన ఘటన మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని దొంతి గ్రామంలో చోటు చేసుకుంది,శివ్వంపేట మండలం దొంతి చౌరస్తా తూప్రాన్ నర్సాపూర్ హైవేపై గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సును బైక్ పై వెళ్తున్న దంపతులు ఒకసారి ఢీకొట్టడంతో భర్త అక్కడే చనిపోవడం జరిగింది, భార్యకు స్వల్ప గాయాలు అయ్యాయి, స్థానికులు ఇద్దరిని హాస్పిటల్ కు తరలించారు, మృతుడు సంగారెడ్డి జిల్లా నల్లవల్లి కి చెందిన వెంకటేష్ గా గుర్తించారు,పోలీసులు సంఘటన చేరుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు,



# అంబేద్కర్ జీవితం స్ఫూర్తిదాయకం

- ఘనంగా శివ్వంపేట మండల వ్యాప్తంగా అంబేద్కర్ జయంతి వేడుకలు
- చిన్నగొట్టిముక్కుల నుండి గోమారం వరకు కాంగ్రెస్ నాయకుల పాదయాత్ర

**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 14:** అంబేద్కర్ జీవితం స్ఫూర్తిదాయకం బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని త్యాగం చేశారు అని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి,డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ అన్నారు,శివ్వంపేట మండలం చిన్న గొట్టి ముక్కల చౌరస్తా వద్ద అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘనంగా పూలమాలతో నివాళులు అర్పించారు.శివ్వంపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏఐసీసీ,పిసిసి ఆదేశాల మేరకు చిన్నగొట్టిముక్క ప్రధాన రహదారి నుండి గోమారం గ్రామం వరకు జైబాపు జైభీమ్ జైసంవిధాన్ లో భాగంగా భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో పాదయాత్రలో పాల్గొన్నారు. చిన్నగొట్టి ముక్కల పాదయాత్రలో భాగంగా చిన్నగొట్టుముక్కల, చెన్నాపూర్,గొ మారం గ్రామాలలో గల అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు.మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,పీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు బడుగు బలహీన వర్గాలు ఆర్థికంగా రాజకీయంగా అభివృద్ధి చెందాలని కుల గణన నిర్వహించి బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే.తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం కల్పించిన బిల్లును కేంద్ర ప్రభుత్వం కచ్చితంగా అమలు చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో శివ్వంపేట కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా,మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు లావణ్య మాధవరెడ్డి,చింతల కర్ణాకర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసిలు లక్ష్మీకాంతం, కమలాపూర్ సింగ్,బండారి గంగాధర్,కొడకంచి శ్రీనివాస్ గౌడ్,సుధీర్ రెడ్డి,వారాల గణేష్,మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ రజతోత్సవ సభ కోసం మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి వాల్ రైటింగ్



**మెదక్ (ప్రజాజ్యోతి ):** పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఎల్కతుర్తిలో ఈనెల 27న జరుగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.చలో వరంగల్ ఎల్కతుర్తిలో ఈనెల 27న జరుగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను భారీ ఎత్తున నిర్వహించేందుకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయి.ఇందులో భాగంగా మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి చేతితో బ్రష్ పట్టి గోడపై వాల్ రైటింగ్ వేశారు. మంగళవారం మధ్యాహ్నం మెదక్ పట్టణం గాంధీనగర్ లో ఓ గోడపై పేయింటర్ బీఆర్ఎస్ రజతోత్సవ మహా సభ వాల్ రైటింగ్ వేస్తూ కనిపించాడు.అది గమనించిన పద్మ దేవేందర్ రెడ్డి కారు దిగి అక్కడికి వెళ్లారు. పెయింటర్ బార్డర్ గీసి తెల్ల రంగు వేసి సిద్ధంగా ఉంచిన గోడపై మాజీ ఎమ్మెల్యే స్వయంగా పెయింటింగ్ బ్రష్ చేత పట్టుకుని స్వదస్తూరితో తెలుగులో 'కేసీఆర్ గారి నాయకత్వం వర్ధిల్లాలి', 'ఛలో వరంగల్' అనే నినాదాలు రాశారు. మాజీ ఎమ్మెల్యే గోడపై రాస్తున్నంత సేపు నాయకులంతా ఆసక్తిగా తిలకించారు.వీరి వెంట మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అకిరెడ్డి. కృష్ణారెడ్డి, మాజీ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు యం. లావణ్య రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్లు పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు,ఆర్కే శ్రీనివాస్, పట్టణ కో కన్వీనర్ జుబేర్ అహ్మద్, నాయకులు ఫాజిల్,ఫరూక్, అమీర్,రంజిత్ నాయక్, లడ్డు నాయక్ తదితరులు ఉన్నారు.

## అఖిలభారత కిసాన్ సభ జిల్లా ప్రతినిధిగా గంటి సురేష్ కుమార్



**కొడంగల్ ఏప్రిల్ 15 ప్రజా జ్యోతి న్యూస్ :** తమిళనాడులోని నాగపట్నంలో ఈనెల 15, 16, 17 తేదీలలో జరిగే అఖిలభారత 30 వ కిసాన్ మహా సభలకు వికారాబాద్ జిల్లా ప్రతినిధిగా గంటి సురేష్ కుమార్ ఎంపికయ్యారు. గంటి సురేష్ మాట్లాడుతూ అఖిలభారత కిసాన్ మహాసభ లకు అందరికి అవకాశం రాదని ఈ ఎన్నికకు అనేక కొలమానాలు ఉంటాయన్నారు. ఈ ఎన్నికకు సహకరించిన జిల్లా, రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు, రైతుల హక్కుల కోసం చట్టాలను చేయాలని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని ఉద్యమాన్ని నిర్వహించి అనేకమంది పోరాట యోధులు ఈ మహాసభకు హాజరవుతున్నారు. ఈ మహా సభలో అనేక విషయాలు చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకోవడం జరుగుతుందన్నారు.

## మొబైల్ షాప్'లో చోరీ.. నిందితుడి అరెస్ట్

**నర్సాపూర్(ప్రజాజ్యోతి):** మొబైల్ షాప్'లో చోరీకి పాల్పడిన నిందితుడిని పోలీసులు అరెస్టు చేసే రిమాండ్'కు తరలించారు.మంగళవారం నర్సాపూర్ ఎస్సై లింగం తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 11న అర్ధరాత్రి పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న శ్రీ అయోధ్య మొబైల్ షాప్'లో నిందితుడు కొడిపల్లికి చెందిన గుడ్డంల శరత్ కుమార్ షాపులోని మొబైల్స్,ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను దొంగలించాడు.మరుసటి రోజు బాధితుడైన శివంపేట శేఖర్ షాప్ తెరిచి చూడగా దొంగతనానికి గురైందని భావించి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు.ఎస్ఐ లింగం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి వేలిముద్రలు సేకరించారు.కాగా మంగళవారం శరత్ కుమార్ గండిమైసమ్మ నుండి కొడిపల్లికి వెళ్తుండగా పోలీసులు పట్టుకొని మొబైల్ ఫోన్లను స్వాధీనపరుచుకున్నారు.అనంతరం నిందితుడిని జ్యుడీషియల్ రిమాండ్'కు పంపించినట్లు ఎస్సై తెలిపారు.

# ఆర్ ఓ ఆర్ చట్టంపై రైతులకు అవగాహన కల్పించాలి

✦ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 15(ప్రజా జ్యోతి):** భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై రైతుల్లో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ రెవెన్యూ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. మంగళవారం కొత్త ఆర్ఓఆర్ చట్టంపై మండల తహసిల్దార్ లతో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లింగ్యా నాయక్, ఆర్డిఓ వాసు చంద్ర లతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ... భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై రైతులకు అవగాహన కల్పించడంతో పాటు ఎలాంటి సమస్యలు పరిష్కారం అవుతాయనే విషయం రైతులకు సూచించిలన్నారు. భూ భారతి పోర్టల్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. రైతులకు కొత్త చట్టంపై రైతుల్లో ఎలాంటి అభద్రతా భావం కలిగి ఉండకూడదని, భూ భారతి ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయనే అనే నమ్మకం ప్రజల్లో కల్పించాలని కలెక్టర్ తెలిపారు. వారసత్వ భూ బదలాయింపు, సాదాబైనామ భూముల పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రెవిన్యూ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించి సమస్యలు త్వరిత గతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టంపై అవగాహన, భూ సమస్యలు తేలుకునేందుకు గ్రామాల్లో నిర్వహించే గ్రామ రెవెన్యూ సదస్సులకు హాజరు కానున్నట్లు కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చే భూ సమస్యల అర్జీలను తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అధికారులకు ఏవైనా అనుమానాలు ఉంటే సందేహాలను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ తహసీల్దారులకు సూచించారు. మహిళా సాధికారత కోసం ఇందిరా మహిళా శక్తి పెట్రోల్ బంకుల నిమిత్తం స్థలాలను గుర్తించి ప్రతిపాదనలు సమర్పించాలి కలెక్టర్ తహసీల్దార్లకు సూచించారు. మిగిలిపోయిన తహసీల్దారు కార్యాలయాల మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. అసంపూర్తిగా ఉన్న పాహనీ స్కానింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. రేషన్ కార్డులు, వివిధ ధ్రువీకరణ పత్రాల కోసం వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలి:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి ఏప్రిల్ 15:** నారాయణపేట జిల్లాలో అర్హత కలిగిన వారికి ఖచ్చితంగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు.నియోజక వర్గానికి ఓ ప్రత్యేక అధికారినీ నియమించడం జరుగుతుందని,ఆ ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో అర్హుల ఎంపిక పారదర్శకంగా చేయాలనీ ,అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు వచ్చేటట్లు చూడాలన్నారు. నియోజకవర్గానికి కేటాయించిన 3500 ఇందిరమ్మ ఇండ్లను అర్హులందరికీ వచ్చేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆమె తెలిపారు.అనంతరం భూ భారతి పై అధికారులతో కలెక్టర్ చర్చించారు.యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ బెంషాలం,అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ ఆర్. డి. ఓ. రాంచందర్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.



# దాతల కోసం ఎదురు చూపు

**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) :** ఏప్రిల్ 15 వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల పరిధిలోని మక్తవెంకటాపూర్ తండా నివాసి అయినా కాత్రావత్ రాగ్య కుమారుడు కాత్రావత్ యోగేషస్ గత సంవత్సరం కిందట యాక్సిడెంట్ అవ్వడం వల్ల కాలు విరగడంతో లక్షల రూపాయలు ఖర్చు పెట్టిన ఫలితం లేక పోయింది దాదాపు ఇంకా 5 లక్షల రూపాయల వరకు ఆసుపత్రికి ఖర్చులవుతుందని డాక్టర్లు తెలియపరుస్తున్నారు. యోగేష్ తల్లిదండ్రులు కూలిదారులు నిరుపేద స్థాయి ఉన్నారు. పొట్టకూటి కోసం హైదరాబాదులో కొన్ని రోజులు పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు అంతలోనే తమ కుమారుడికి యాక్సిడెంట్ అవ్వడం కాలు విరగడంతో తమ కుమారుడికి చూసుకోవడానికి పనిచేయడానికి వెళ్లాలన్నా ఎక్కడ పోలేని దుస్థితిలో ఉన్నారు తమ కొడుకును బ్రతికించడానికి ఎంతో ప్రయత్నం చేస్తున్నారు కావున తమకు తోచిన విధంగా సహాయం చేయడానికి ముందుకు రావాలని యోగేష్,తల్లిదండ్రులు వేడుకుంటూ విజ్ఞప్తి చేయడం జరిగింది. కాలు విరగడం వల్ల కాళ్లు నుజ్జు నుజ్జు అవడంతో మరోసారి ఆపరేషన్ చేయడానికి డాక్టర్లు పూనుకున్నారు కావున దాతల కోసం ఎదురుచూస్తున్నారు దాతలు ఎవరైనా ముందుకు వస్తే మీకు తోచినంత సహాయం చేయగలరని కోరడం జరిగింది. సంప్రదించాల్సిన నెంబర్: ఏ918008242276,ఏ919573016073

# పౌష్టిక ఆహారం వల్లనే ఆరోగ్యవంతం

**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) :** ఏప్రిల్ 15 వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలో చిన్న పిల్లలకు ఆరోగ్యకరమైన పోషకాహారం అందించడమే పోషణ్ అభియాన్ లక్ష్యమని ఎమ్మార్వో ప్రభులు, ఎంపీడీవో సోమలింగం,అన్నారు. పోషణ్ పక్వాడలో భాగంగా మంగళవారం రోజు చౌడాపూర్ మండల కేంద్రంలో అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన అవగాహన సదస్సులో కల్పన మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం గర్భిణీలు, బాలింతలు,చిన్నారులకు పోషకాహారం అందిస్తుందని,దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ వెంకట్ చారి,ఆర్ఐ లింగప్ప,రవి నాయక్,జూనియర్ అసిస్టెంట్ లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి రాజి రెడ్డి,ఎయన్ఎం జ్యోతి,ఎ.డబ్ల్యూ.టీ మాద బాయి,ఆశ వర్కర్ పరిగి యాదమ్మ,హస్మాత్బి, గర్భిణీలు బాలింతలు,అంగన్వాడీ పిల్లలు,తదితరులు పాల్గొన్నారు.



# నేడు అంబేద్కర్ జాతరను జయప్రదం చేద్దాం:దుబాయ్ కృష్ణ



**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి:** ఏప్రిల్15:నారాయణపేట జిల్లా కేంద్రంలో నేడు %ళి16-04-2023రి% జరుగు అంబేద్కర్ జాతరను విజయవంతం చేయాలని మద్దూర్ మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు దుబాయ్ కృష్ణ తెలిపారు.ఇట్టి కార్యక్రమానికి ప్రధానవక్త ఏపూరి సోమన్న అసిస్టెంట్ ప్రొఫెసర్ సతీష్ బైరెడ్డి,ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని తెలిపారు.ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక భారత రాజ్యాంగంపై దాడి పెరిగిందన్నారు.రాజ్యాంగం కాపాడుకోవడం ప్రతి ఒక్కరికి బాధ్యత ఉందన్నారు.మద్దూరు మండల వివిధ గ్రామాల నుంచి బహుజనలు యువకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ మూడవ జాతరను విజయవంతం చేయాలని మద్దూరు మండల అంబేద్కర్ జాతర అధ్యక్షులు దుబాయ్ కృష్ణ తెలిపారు.

# బీఆర్ఎస్ పార్టీ పరిగి నియోజక వర్గ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం

**పరిగి, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి) :** పరిగి పట్టణం బృందావన్ గార్డెన్ లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి 27 న వరంగల్ ఎల్కతుర్తి లో నిర్వహిస్తున్న రజాతోత్సవ సభ సందర్భంగా ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి బీఆర్ఎస్ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొప్పుల అనిల్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్ కుమార్, పరిగి నియోజకవర్గ మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఏయంసి చైర్మన్లు, పిఏసిఎస్ చైర్మన్ లు , వైస్ చైర్మన్లు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు, పరిగి నియోజకవర్గ అన్ని మండలాల అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ సీనియర్, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.






## ఆర్టీసీ బస్సులో మహిళ ప్రసవం

**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 15ద ప్రజా జ్యోతి :** నాగర్ కర్నూల్ నుంచి కొల్లాపూర్ వెళ్తున్న ఆర్టీసీ బస్సులో ఎల్లూరుకు చెందిన సువర్ణ అనే ఆశా వర్కర్ మల్లికాంతమ్మతో కలిసి హెల్త్ చెకప్ కోసం నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లారు.వైద్య పరీక్షల అనంతరం తిరిగి ఎల్లూరు వెళుతున్న సమయంలో ఆదిరాల సమీపంలో ఆకస్మాత్తుగా పురిటినొప్పులు రావడంతో ఆశా వర్కర్ డెలివరీ చేశారు.తల్లి బిడ్డలు క్షేమంగా ఉన్నారు.మహిళను ఆర్టీసీ సిబ్బంది అంబులెన్స్లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ఘనంగా డా,ఆంజనేయులు గౌడ్ జన్మదిన వేడుకలు

**బాసు హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో**



**గద్వాల( ప్రజా జ్యోతి) ఏప్రిల్ 15:** జోగులంబ గద్వాల్ జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ గద్వాల ఇంచార్జ్ బాస్ హనుమంతు నాయుడు స్వగృహం నందు తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ డాక్టర్,ఆంజనేయులు గౌడ్ జన్మదిన వేడుకను కేక్ కటింగ్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలను జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీరాములు,రామకృష్ణ ముదిరాజ్, తిమ్మప్ప గౌడ్,మధుసూదన్ గౌడ్,సత్యం, తిరుమల్, వీరేష్ గౌడ్, మూర్తి,రాజు రామకృష్ణ వీరేష్ అనిల్, నరసింహులు, చిన్న,శంకర్,కామేష్,బీచుపల్లి అంజి మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు,యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మరణించిన వ్యక్తి కుటుంబానికి 80 వేలు ఆర్థిక సహాయం

**మీ కుటుంబానికి మేమున్నాము అంటూ చిన్ననాటి మిత్రులు ఆర్థిక సాయం అందజేత**

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 15:** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల కేంద్రం బీచుపల్లి గ్రామానికి చెందిన రాజశేఖర్ గౌడ్ జనవరి 8వ తారీఖున రోడ్డు యాక్సిడెంట్ లో మరణించడం జరిగింది. వారి యొక్క మిత్రులు రాజశేఖర్ శాశ్వతంగా దూరం అయిన మామదీలో ఎప్పుడు పదిలం అని భావించి. వారికి నాలుగు రోజుల క్రితం పుత్రోత్సాహం కూడా కలిగింది,2009 పదవతరగతి రంగపూర్ బ్యాచ్ తరపున మిత్రుడు రాజశేఖర్ గౌడ్ సతీమణికి 80.000 ఆర్థిక సహాయం చేయడం జరిగింది,వారి కుటుంబానికి మేమున్నాము అంటూ మనోధైర్యం ఇస్తూ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వారి మిత్ర బృందం పాల్గొనడం జరిగింది.



# జూరాల కుడికాలువకు నీటిని విడుదల చేసి రైతన్నలను ఆదుకోవాలి సిపిఎం డిమాండ్




**గద్వాల(ప్రజా జ్యోతి) ఏప్రిల్15,:** జోగులమ్మ గద్వాల జిల్లా జూరాల ప్రాజెక్టుపై కుడి కాలువ కింద వరి పంట సాగు చేసిన రైతాంగానికి నీటిని వెంటనే విడుదల చేసి రైతన్నలను ఆదుకోవాలని మంగళవారం జిల్లా కేంద్రంలోని స్థానిక సిపిఎం జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలోఎ, వెంకటస్వామి మాట్లాడుతూ.. జూరాల ప్రాజెక్టు కుడి కాలువ కిందరేవులపల్లి, గుంటిపల్లి, కొత్తపల్లి, రేకులపల్లి తదితర గ్రామాలకు చెందిన రైతులు అధికారులు పంట పూర్తి అయ్యేదాకా నీళ్లు ఇస్తామని చెప్పినందున వరి పంట వేశారని ఏప్రిల్ 10వ తేదీ వరకే నీటిని ఆపివేయడం వల్ల పంటలు ఎండిపోయి రైతన్నలు ఆందోళనలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు సంవత్సరానికి కనీసం రెండు పంటలకు సాగునీటిని అందించకపోతే రైతాంగం ఏవిధంగా పంటలను సాగు చేసు కుంటారని ప్రశ్నించారు కోట్లాది రూపాయల ప్రజానాన్ని జూరాల ప్రాజెక్టుకు వెచ్చించి ఏం ప్రయోజనమని ప్రశ్నించారు,ఈ వేసవిలో జూరాల ప్రాజెక్టులో ఉన్న పూడికను తీసి ప్రాజెక్టులో నీటి సామర్థ్యాన్ని పెంచాల్సింది పోయి చేతికి వచ్చిన పంటకు నీరు అందించకుండా నిర్లక్ష్యం ఏమిటి అని ప్రశ్నించారు అధికారి యంత్రంగం ప్రకటన చేసిన తర్వాతనే తమ పంటలు సాగుచేశామనీ రైతులు కచ్చితంగా చెప్తున్నా పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. పంటలు చేతికొచ్చే దాకా నీరు వదలాలని రైతులు ఆందోళన చేస్తున్న అధికారులు పట్టించుకోకపోవడం సరైనది కాదని అన్నారు. ప్రభుత్వం స్థానిక ప్రజా ప్రతినిధులు కర్ణాటక రాష్ట్రం తో మాట్లాడి పంటలకు నీటిని విడుదల చేసి రైతన్నలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు,ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు వివి,నరసింహ,ఉప్పేర్ నరసింహ,నాయకులు శేషన్న,తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి నూతన రెవెన్యూ చట్టం పైలెట్ ప్రాజెక్టుగా మద్దూర్ మండలం




**17వ తేదీ నుంచి రెవిన్యూ టీంలు,ప్రజల నుండి విజ్ఞప్తుల స్వీకరణ: జిల్లా కలెక్టర్**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఏప్రిల్ 15:** భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పనకు,రెవిన్యూ గ్రామాల్లో 17వ తేదీ నుంచి రెవిన్యూ టీం లు సందర్శించి ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు.మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో తాసిల్దారులు ఆర్ ఐ లతో సమావేశం నిర్వహించి భూ భారతి చట్టాన్ని అమలు పైలెట్ ప్రాజెక్టుగా మొట్టమొదటిసారిగా జిల్లాలోని మద్దూరు మండలాన్ని ఎంపిక చేసిందని అన్నారు.ఈ మండలంలో భూనిర్వాసితులు వారి సమస్యలను తీర్చుటకు రెవెన్యూ సిబ్బందికి ప్రతి ఒక్కరు భూములకు సంబంధించిన దస్తావేజులు అన్ని డాక్యుమెంట్లు తమ వెంట ఉంచుకోవాలని తెలిపారు.17వ తేదీ నుంచి రెవిన్యూ టీం లు ప్రజల నుండి స్వీకరించిన విజ్ఞప్తులపై గ్రామ సదస్సులను నిర్వహించి భూ భారతి చట్టం ప్రకారం అమలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈనెల 17న మద్దూరు మండలానికి రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరై చట్టాన్ని ప్రారంభిస్తారని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ బెన్ శాలం,అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత గంగ్వార్,ఆర్. డి. ఓ. రాంచందర్, తాసిల్దార్ లో ఆర్ ఐ. లు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఎల్.బి.సి – –2 సమీపంలో కొనసాగుతున్న మట్టి తవ్వకాలు

**-టన్నెల్ ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి**



**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 15 ప్రజా జ్యోతి :** ఎస్ ఎల్ బి సి టన్నెల్ సమీపంలో మంగళవారం మట్టి తవ్వకాలు కొనసాగుతున్నట్లు టన్నెల్ ప్రత్యేకధికారి శివశంకర్ లోతేటి ఒక ప్రకటలో తెలిపారు.మంగళవారం సహాయక బృందాల ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన టన్నెల్ ప్రత్యేక అధికారి శివశంకర్ మాట్లాడుతూ సొరంగ ప్రమాద ప్రదేశంలో గల %ణ%2 ప్రాంత సమీపంలో వేగంగా సహాయక చర్యలు నిరంతరంగా కొనసాగుతున్నట్లు,ఎస్కావేటర్లు బాబ్ క్యాట్లు నిర్విరామంగా మట్టి తవ్వకాలు చేపడుతూ కన్వేయర్ బెల్ట్ పైకి తరలిస్తూ టన్నెల్ బయటికి పంపుతున్నట్లు,టన్నెల్ బోరింగ్ మిషన్ పై పేరుకుపోయిన బురదను అధిక పీడనంతో విడుదలయ్యే వాటర్ జెట్‌ల సహాయంతో ప్రక్రియ సమాంతరంగా జరుగుతున్నట్లు,తద్వారా టిబిఎం భాగాలను కత్తిరించే పనులు చేపడుతూ స్టీలు భాగాలను లోకో ట్రైన్ ద్వారా బయటికి తరలిస్తున్నట్లు వివరించారు.టన్నెల్ లోపల నిరంతరాయంగా వస్తున్న ఊట నీటిని పంపింగ్ స్టేషన్ ల ద్వారా అత్యధిక సామర్థ్యం గల పంపుల సహాయంతో నదిలోకి పంపుతున్నట్లు ఆయన తెలిపారు.సహాయక చర్యల్లో పాల్గొంటున్న సిబ్బంది రాత్రింబవళ్ళు విరామం లేకుండా పని చేస్తు, సహాయక చర్యలను ముమ్మరంగా చేస్తున్నట్లు,సహాయక బృందాలకు అవసరమైన అత్యవసర మందులు, సహాయక సామాగ్రిని , పౌష్టికాహారాన్ని అందిస్తున్నట్లు వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో సింగరేణి మైన్స్ రెస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య, ఎస్ డి ఆర్ ఎఫ్,జేపి కంపెనీ సీనియర్ ప్రాజెక్టు ఇంజనీర్ సంజయ్ కుమార్ సింగ్,హైడ్రా,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ కంఠాన్ని ఆక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన గ్రామస్థులు**

**మొయినాబాద్ మున్సిపాలిటీ ఏప్రిల్ 15 ( ప్రజా జ్యోతి) :** గ్రామ కంఠాన్ని ఆక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్ కు గ్రామస్తులు ఫిర్యాదు చేసిన ఘటన మండలంలోని చిలుకూరు గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం చిలుకూరు గ్రామంలో గతంలో గ్రామకంఠం స్థలంలో ఎంపీ లాండ్స్ ద్వారా వేసిన సిసి రోడ్డును కబ్జా చేసి చర్చి నిర్మాణం చేసుకున్నారు. అదేవిధంగా ఎంపీటీసీ ఫండ్స్ నుండి 250.000 వేచించి గ్రామ కంఠంలోని గుంతని పూడ్చడం జరిగింది. ఇటీవల కాలంలో సదరు గ్రామకంఠం స్థలంలో ఒక మతానికి సంబంధించిన సిలువ నిర్మాణం చేస్తున్నారు. దీనిని గమనించిన గ్రామస్తులు మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. అంతేకాకుండా స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ గతంలో గ్రామకంఠం పేరుతో ఉన్న భూమిని కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ భూములను గ్రామ కంఠానికి సంబంధించిన భూములను ఎంతటి వారైనా కబ్జా చేస్తే ఊరుకునేది లేదని. వారిపై ప్రభుత్వమైన చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. ఫిర్యాదు చేసిన వారిలో గ్రామ ప్రజలు ఉన్నారు.

## మార్కెట్ వాటాను పెంచుకోవడమే లక్ష్యం

**✦ కే2 జెనాక్స్ డైరెక్టర్ సునీల్ అగర్వాల్**

**ఘట్కేసర్, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి) :** భారత దేశంలో అతి స్వల్పకాలంలో, అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న టీఎంటీ బార్ల(ఇంటెలిజెంట్ స్టీల్) తయారీదారు అయిన కే2 జెనాక్స్ తెలంగాణలో తన విస్తరణను వేగవంతం చేస్తుందని, రాష్ట్రంలో ఉక్కు ఉత్పత్తులకు పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి కంపెనీ ఒక సంవత్సరంలోపు తన టీఎంటీ బార్ ఉత్పత్తి సామర్థ్యాన్ని 20 శాతం పెంచాలని యోచిస్తోందని, తన డీలర్లు, పంపిణీదారుల నెట్‌వర్క్‌ను నిర్మించుకుంటూ, కే-2 జెనాక్స్ రాష్ట్రంలో వివిధ మాసన్ మీట్, బిల్డర్ మీట్, తన ప్రత్యేక 'నిర్మాన్ కే షూర్ వీర్' కార్యక్రమాల ద్వారా తన డీలర్లు, పంపిణీ నెట్‌వర్క్‌ను క్రమంగా విస్తరిస్తుందని కే-2 జెనాక్స్ డైరెక్టర్ సునీల్ అగర్వాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అగర్వాల్ మాట్లాడుతూ కే-2 జెనాక్స్ అనేది ఆధునిక నిర్మాణ అవసరాలకు అనుగుణంగా రూపొందించబడిన ప్రీమియం ఉత్పత్తి అన్నారు. ఈ ఉత్పత్తి ఇప్పటికే దేశవ్యాప్తంగా అనేక మార్కెట్లలోకి గణనీయంగా ప్రవేశించిందని, అలాగే కొత్త మార్కెట్లకు విస్తరిస్తోందని, అసాధారణ వృద్ధి అవకాశాలు, వేగవంతమైన మౌలిక సదుపాయాల అభివృద్ధితో తెలంగాణ మాకు ముఖ్యమైన మార్కెట్, మా విస్తరణ వ్యూహాన్ని ప్రకటించడానికి, రాష్ట్రంలో అధిక నాణ్యత గల ఇన్‌పుట్ మెటీరియల్‌లకు పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి తాము సంతోషిస్తున్నాం అన్నారు.

Kay2
XENOX
THE INTELLIGENT STEEL

# పేద ప్రజల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుంది

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తప్పటి సుధాకర్**



**రాయపోల్ ఏప్రిల్ 15 ప్రజా జ్యోతి:** రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద ప్రజల సంక్షేమం కోసం ప్రజా పాలన కొనసాగుతుందని రాష్ట్ర ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయడం దేశ చరిత్రలోనే చరిత్రలోనే చారిత్రాత్మక నిర్ణయమని రాయపోల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తప్పటి సుధాకర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి కనకయ్య అన్నారు. మంగళవారం రాయపోల్ మండలం సయ్యద్ నగర్, రామార%శీ%, గొల్లపల్లి, ఉదయపూర్ గ్రామాలలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామాలలో పాదయాత్ర నిర్వహిస్తూ అంబేద్కర్, మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉదయపూర్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు గాలియోల్ల స్వామి ఇంటిలో ప్రభుత్వం పంపిణీ చేసిన సన్న బియ్యంతో భోజనం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఆకలి తీర్చడం కోసం సన్న బియ్యం పంపిణీ చేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పేదల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజలను ఆదుకుంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజలు తిప్పి కొట్టాలని, మోడీ ప్రభుత్వం పేదలపై మోపుతున్న భారాన్ని ఎండగట్టాలని తెలిపారు.దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రభుత్వం పై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి కనకయ్య, మండల అధ్యక్షులు తప్పెట సుధాకర్ లు అన్నారు. మంగళవారం రాయపోల్ మండల కేంద్రంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిల్డర్లు, పారిశ్రామికవేత్తలు కాంగ్రెస్ పాలనలో విసుకు చెందుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టాలని, అవసరమైతే ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి ప్రభుత్వాన్ని కూలగొట్టాలని అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. ఎమ్మెల్యే వెంటనే ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.లేకుంటే కాంగ్రెస్ పార్టీ నాయకులు దుబ్బాక ఎమ్మెల్యేను ఎక్కడికక్కడ అడ్డుకుం టారన్నారు. దుబ్బాకలో ప్రజలకు డబ్బులను పంపిణీ చేసి గెలిచిన ఎమ్మెల్యేకు ఏలాంటి విలువలు తెలియవన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి విజయ భాస్కర్ రెడ్డి, దౌల్తాబాద్ మండల అధ్యక్షులు పడాల రాములు,గోపాల్, కిష్టారెడ్డి,రాజిరెడ్డి స్వామి,నాగులు,యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు పాపని నరేష్, ప్రశాంత్, ఇప్ప మల్లేశం, దుర్గ ప్రసాద్, చందు,సతీష్,ఆంజనేయులు, కొన్నింటి రాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతులతో సమావేశం నిర్వహించిన ఆర్డిఓ అనంతరెడ్డి



**యాచారం, ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి):** తాటిపర్తి గ్రామ రైతులతో సర్వేనెంబర్ 109,114 లలో రైతులతో ముఖాముఖి సమావేశంను ఆర్డీవో అనంతరెడ్డి, ఎసిపి కెపివి రాజు, తహసిల్దార్ అయ్యప్ప సీఐ కృష్ణంరాజు ఆధ్వర్యంలో తాడిపర్తిలో మంగళవారం 109, 114 సర్వే నెంబర్లలోనీ లో రైతులతో సమావేశం నిర్వహించారు. రైతుల పక్షాన స్థానిక మాజీ సర్పంచ్ రమేష్, టీజేఎస్ ఇన్చార్జి నిరంజన్ మాట్లాడుతూ సర్వేనెంబర్ 104 సరిహద్దులు కొలతలు వేస్తుండగా దాని అనుకొని దిక్కులు కలిగి ఉన్న 109, 114 సర్వే నెంబర్లు కలిగి ఉన్న రైతుల పొలాలలోకి అట్టి భూసేకరణలో ఉండి, సేకరించిన భూమి 516 ఎకరాల భూమిని104 సర్వే పెన్సింగ్ వేస్తూ ఉంటే సరిహద్దులు వివాదం రావడంతో పనులు నిలిపివేశారన్నారు. ఈ విషయమై రైతులతో చర్చించగా తమ సర్వే నెంబర్లలో ఉన్న భూమి మాకు తప్పనిసరిగా చూపించాలనీ అధికారులకు విన్నవించారు. తరతరాలుగా వారసత్వంగా వంశపారంపర్యంగా, వస్తున్న భూమిని హద్దురాలు, కబ్జాలో ఉండి సాగులో వ్యవసాయం చేసుకుంటూ, జివననోపాధి కలిగి ఉన్న భూమిని కూడా రైతుల వారిగా కొలిచి వారికి తగిన న్యాయం చేయాలని రైతులు కోరారు. ఇట్టి విషయాన్ని ఫారెస్ట్, రెవెన్యూ సరిహద్దులలో తేడాలు ఉండడంవల్ల ఇరు శాఖలు సర్వే చేయాలని ఆర్డీవో వారికి సూచించారు. ఫారెస్ట్ అధికారులు నేడు సర్వే చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులంతా హర్షం వ్యక్తం చేశారు. సమావేశంలో నక్క పద్మయ, దార సాయన్న, గుండ్రా వీరభద్ర రెడ్డి, ఆనమోని రంగయ్యతోపాటు తదితర రైతులు పాల్గొన్నారు.

# తిగుల్ టు దాతర్ పల్లి రోడ్డు కోసం ఎంపికి వినతి



**జగదేవపూర్: ఏప్రిల్15(ప్రజాజ్యోతి) :** జగదేవపూర్ మండలంలో తిగుల్ నుండి పొలాలకు వెళ్లే దాతర్ పల్లి వరకు రోడ్డు వేయాలని కోరుతూ మంగళవారం బిజెపి జిల్లా నాయకులు కృష్ణమూర్తి, జగదేవపూర్ మండల బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షుడు పర్వతాలు ఆధ్వర్యంలో మెదక్ ఎంపి రఘు నందన్ రావును కలిసి వినతిపత్రం అందించారు. తిగుల్ గ్రామానికి సుమారు రెండు వందల మంది రైతులకు సంబంధించిన సాగు భూములు దాతర్ పల్లి రోడ్డుకు ఉన్నాయని ఎంపికి వివరించారు. మట్టి రోడ్డు కావడం వల్ల వర్షాకాలంలో బురదమయంగా మారి పొలాలకు వెళ్లకుండా ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. మట్టి రోడ్డును బిటిగా మార్చాలని విజ్ఞప్తి చేసే. ఎంపి రఘునంద్ రావు సానుకూలంగా స్పందించి రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మండల పంచాయతీ రాజ్ ఏఈ , ఎంపిడిఓతో ఫోన్ లో మాట్లాడి రోడ్డు బాగుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకుడు మల్లేశం, రైతులు లస్మయ్య, ఐలయ్య, మల్లయ్య, నాగేందర్, బీరయ్య తదితరులు పాల్గొన్నారు.